మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 18.07.2026 | సంపుటి : 01 | సంచిక : 195 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 18.07.2026 | Volume : 01 | Issue : 195 | Pages : 12 | Cost : 2/- |







# తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

- ధరణి అక్రమాలపై విచారణకు సిట్ ఏర్పాటు
- ఇక పంచాయితీల నిధులను నేరుగా బ్యాంకులో జమ
- ట్రెజరీలో జమచేసే నిబంధన ఎత్తివేసిన కేబినేట్
- జగిత్యాల జిల్లా డిగ్రీకాలేజీలో పోస్టు భర్తీకి ఆమోదం
- పటాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్లకు భూ కేటాయింపు
- బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునకు ఆమోదం
- దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు- సీతారామల అంచనా వ్యయాల పెంపు



**హైదరాబాద్,జూలై 17 :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడుగంటలపాటు సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని

మిగతా2లో...



# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

- హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం
- తొలి రైతులను జెండా ఊపి ప్రారంభించిన మోడీ
- అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ

**న్యూఢిల్లీ,జూలై 17 :** దేశం లోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోదీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది

మిగతా2లో...



# నేడు బిఆర్ఎస్ యువ సంగ్రామ సభ

- సరూర్‌నగర్ స్టేడియంలో సభ నిర్వహణ
- పోలీసుల అనుమతి నిరాకరణతో హైకోర్టు అనుమతి

**హైదరాబాద్,జూలై 17 :** బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రతిష్మాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. శనివారం నాడు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్

మిగతా2లో...


# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

- నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం
- ఇచ్చిన హామీ మేరకం పథకం ప్రారంభం




# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

- నాలుగు జిల్లాల్లో చెదురుమొదురుగా నమోదు
- పూణే ల్యాబ్‌కు జన్యుక్రమ విశ్లేషణ నిమిత్తం 5 నమూనాలు
- జులై ఒకటి నుంచి దేశవ్యాప్తంగా 339 కోవిడ్ కేసుల నమోదు



**అమరావతి,జూలై 17 :** రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొత్తగా కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదవడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. తక్షణమే అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, జూన్ 26వ తేదీ నుంచి జులై 16 వరకు

మిగతా2లో...

# న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ కృషి ప్రశంసనీయం

- రూ.100 కోట్లతో నిధి ఏర్పాటు చేయడం అభినందనీయం
- సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసలు



**న్యూఢిల్లీ,జూలై 17 :** న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.100 కోట్లతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ సందర్భంగా సీజేఐ

మిగతా2లో...


# 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

- రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 17 :** రాష్ట్రంలో ఇప్పటి వరకూ సర్ ప్రక్రియ 60 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని సుల్తాన్పూర్, ఐలాపూర్, పటాన్ చెరులో బీఎల్వోలు నిర్వహిస్తున్న సర్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. సర్ ప్రక్రియపై బీఎల్వోలను అడిగి వివరాలు

మిగతా2లో...

# తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ధరణిపై దర్యాప్తునకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడంతో పాటు ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు వీలుగా పలు కొత్త పోస్టుల భర్తీకి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే, పఠాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన భూమిని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక కారణాలు, ప్రయాణికులకు మరింత లబ్ది చేకూర్చేలా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు ప్రతిపాదనకు కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ పల్లెల స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా చట్టంలోని సెక్షన్ 70(3)ను సవరించనున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులు, సొంత ఆదాయంప్రభుత్వ ట్రెజరీలో జమ అయ్యేవి. దీనివల్ల అత్యవసర గ్రామ వికాస పనులకు నిధులు డ్రా చేయడం సర్పంచులు లేదా స్థానిక అధికారులకు ఆలస్యమయ్యేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీతో సంబంధం లేకుండా నేరుగా సదరు గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతాలోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు ఆమోదం లభించింది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ చట్ట సవరణను తక్షణమే అమలుల్లోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయనుంది. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ది పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా

# దేవాదాయ శాఖలో అరుదైన ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులున్నారు. 191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్‌జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్య సేవలు, ఆధ్యాత్మికశోభను పెంపొందించే మృదంగ వాయిద్య కళాకారులు, దైవానికి నైవేద్యం, భక్తులకు ప్రసాదాన్ని సిద్ధంచేసే వంటవారు తదితర ఉద్యోగులంతా నిష్ఠతో వుంటేనే దేవాలయాల వైభవం, పవిత్రత, ప్రతిష్ఠలు మరింత ఇనుమడిస్తాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దేవాలయ ఉద్యోగమంటే ఉపాధి లేదా ఉద్యోగంగా భావించకుండా భగవంతుని సేవ చేసే అరుదైన అవకాశం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే గొప్ప బాధ్యత అని మీరు భావించాలి. ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలలని మంత్రి సురేఖ నియామక ఉత్తర్వులందుకున్న ఉద్యోగులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా దేవాలయాలకు ప్రత్యేకంగా భావించే రోజుల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు చెప్పే విధంగా త్వరలో ఉత్తర్వులిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు. త్వరలో ఆయా గుళ్ళలో పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగస్తులకు పనితీరును బట్టి అవార్డులు ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇప్పటికే సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించిందని, రాబోయే రోజులు గోదావరి, కృష్ణ నదీ పుష్కరాలను అదే స్థాయిలో నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ‡రాష్ట్రంలో ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో వరుణయాగం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ యాగాల ద్వారా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయా దేవాలయాల్లో పూజలు చేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. మంత్రి సురేఖని దేవాదాయ ఉద్యోగులు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ కృషి ప్రశంసనీయం

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల సంక్షేమ పథకాల వివరాలను సీజేఐ ధర్మాసనానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కెనరా బ్యాంకులో రూ.100 కోట్ల శాశ్వత కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని, దీనిపై వచ్చే వడ్డీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపింది. అలాగే 2022 నుంచి 2026 వరకు న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు అదనంగా రూ.7 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించింది. ప్రతి న్యాయవాది కుటుంబానికి రూ.2లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది.

అలాగే ప్రమాదవశాత్తు న్యాయవాది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని, దేశంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా, మహిళా న్యాయవాదులకు కోర్టుల్లో కనీస సదుపాయాలు కల్పించే అంశంపై సమీక్ష నిర్వహించి నివేదిక సమర్పించాలని అడ్వకేట్ జనరల్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించాలని సూచించారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 770/2026 విచారణ సందర్భంగా తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఈ అఫిడవిట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల వైద్య అత్యవసరాలు, కుటుంబ భద్రత, ఆర్థిక సహాయానికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందని అఫిడవిట్‌లో ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయనీ వెల్లడించింది.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది

**● అన్ని వర్గాలనూ మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ● రేపు సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు : బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సమావేశంలో కేటీఆర్**



**హైదరాబాద్, జూలై 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. అన్ని వర్గాలనూ మోసం చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో యువ సంగ్రామ సదస్సును నిర్వహిస్తామని చెప్పారు. గురువారం హైదరాబాద్ నగరానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో కేటీఆర్ సమీక్ష? సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు, విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, అవినీతి, స్కామ్‌లు, అక్రమాలు, అరాచకాలనే పాలనగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు, అనుసరిస్తున్న విధానాలు, సాగిస్తున్న పాలన ప్రజా కంటకంగా మారా యని విమర్శించారు. సీఎం చేయించుకున్న సర్వేలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని వివరించారు. చివరికి యువత, నిరుద్యోగుల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం "యూత్ డిక్లరేషన్" పేరిట భారీ మోసం చేసిందన్నారు. వరంగల్ రైతు సభ అనంతరం, శనివారం సరూ ర్‌నగర్ స్టేడియంలో యువత, విద్యార్థులతో భారీ యువజన సదస్సు నిర్వహించి కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు.

**సభకు అడ్డంకులు సృష్టించే అవకాశం** యువజన సభకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించే అవకాశం ఉందనీ, అలాంటి ప్రయత్నాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌తోపాటు పరిసర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కూడా భారీ సంఖ్యలో యువత స్వచ్ఛందంగా సభకు తరలివస్తారని పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్‌కు వివరించారు. యువజన సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శమని కొనియాడారు.ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నాగా ఉంటాయి.పర్యావరణహితంగా 'నమో గ్రీన్‌రైలు' పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది.ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో మొత్తం 12 కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులను కడప, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో గుర్తించారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ కేసుల్లో నలుగురు మరణించినట్లు ఆరోగ్య శాఖ వర్గాలు ధ్రువీకరించాయి. మిగిలిన బాధితుల్లో ముగ్గురు ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉండగా, ఇతరులు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కరోనా లక్షణాలు కనిపించిన వారికి వెంటనే పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, టెస్టింగ్ కిట్లు, ఆక్సిజన్ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చింది. ప్రస్తుతానికి కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

**హైదరాబాద్,జూలై 17 :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్దిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి కెయిమ్ సెటిల్‌మెంట్ వరకు పక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది.

# నేడు బిఆర్ఎస్ యువ సంగ్రామ సభ

(మొదటి పేజీ తరువాయి)

స్టేడియంలో సభ నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు షరతులతో కూడిన అనుమతిని హైకోర్టు ఇచ్చింది. సభ రోజు హైవేను బ్లాక్ చేయొద్దని విచారణ సందర్భంగా ధర్మాసనం ఆదేశించింది. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించొద్దని పేర్కొంది. పోలీసుల సూచనలు పాటించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రాష్ట్ర యువతకు అనేక హామీలు ఇచ్చారని బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు చెబుతున్నారు. ఆ సమయంలో సరూర్‌నగర్ స్టేడియం నుంచే వారు యూత్ డిక్లరేషన్ ప్రకటించారని వెల్లడిస్తున్నారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో వాగ్దానాలను యువతకు ఇచ్చారని అంటున్నారు. నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వారిని మోసం చేస్తోందని ఆరోపిస్తున్నారు. యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఇప్పటివరకు అమలు చేయలేదని బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గులాబీ నేతలు నిర్ణయించారు. అయితే, ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో తెలంగాణ హైకోర్టును బీఆర్ఎస్ నేతలు ఆశ్రయించగా.. తాజాగా వారి సభకు న్యాయస్థానం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు శనివారం నిర్వహించే సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున తరలిరావాలని గులాబీ నేతలు పిలుపునిచ్చారు. కాగా, ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

# 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. శిబిరాల వద్ద వివిధ పార్టీలకు చెందిన వారు ఉండటాన్ని గమనించి.. మీకు పార్టీ నుంచి గుర్తింపు కార్డులు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు.

సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో పెట్టుకొని పక్రియను కొనసాగించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం అయిందని తెలిపారు. పీఎల్వో, బీఎల్వోల సహకారంతో సర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే.. సూపర్ వైజర్‌లను అడిగి తీసుకోవాలన్నారు.

# నీటి సంపులో దూకి తల్లీ బిడ్డల ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్ ,జూలై 17 :** నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. వెల్దండ మండలం పోతేపల్లిలో ఈ ఘటన జరిగింది. ఎనుముల శిరీష (23) తమ ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో కుమార్తె మానశ్రీ (3), కుమారుడు వర్షిత్ (4 నెలలు)ను పడేసి.. ఆపై తానూ అందులోకి దూకేసింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పిల్లలతో కలిసి శిరీష బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణంగా తెలుస్తోంది.

## సిద్దిపేట కేసీఆర్ నగర్‌లో శ్రీ బంగారు మైసమ్మ 6వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి




**ప్రజావాణి, సిద్దిపేట, జులై : 17** సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్ నగర్, నర్సాపురం 2వ వార్డులో నిర్వహించిన శ్రీ బంగారు మైసమ్మ 6వ వార్షికోత్సవ మహోత్సవాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి గారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధితో పాటు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ... సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా జీవించాలని, ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ బంగారు మైసమ్మ తల్లిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, వి ఆర్ ఆర్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు సన్నాహక సమావేశం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రేపు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు విజయవంతం చేయడానికి డాక్టర్ ఏఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యూత్ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, తమ హక్కుల సాధన కోసం యువత పెద్ద సంఖ్యలో యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత ఒక్కటై తమ గొంతును వినిపించే వేదికగా ఈ సభ నిలవనుందని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- మల్కాపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత
- సర్పంచ్ బోయిని దేవరాజు




**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 జులై 2026**మల్కాపేట గ్రామంలో బుట్టం అనూషకు అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో ఖర్చు అయినందున బాధితురాలు తండ్రికి ఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోనరావుపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బోయినీ దేవరాజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట శ్రీనివాస్,కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పాకాల వినయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్తీక్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ దీూా కన్నం బాలరాజు దినేష్ స్వామి శ్రీనివాస్ రాజయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మారేడుపల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ బాలసాని శారద



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, జూలై 17 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో శుక్రవారం నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం గౌడ్ ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ పనులను చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మహిళా సంఘ భవనం, సిసి రోడ్ల నిర్మాణం, అలాగే నూతన డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మారేడుపల్లి గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీమల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆఫీస్, వార్డు సభ్యులు కనుకయ్య, మహేష్, సతీష్, సురేష్, భవాని, పుష్ప పాల్గొన్నారు. అలాగే గ్రామ ఉద్యోగులు సురేష్, శారద, లక్ష్మి, హరిత, లక్ష్మి నారాయణ, స్వామి, లక్ష్మణ్, కనకమ్మ తదితరులు ఈ ప్రారంభోత్సవంలో భాగస్వాములయ్యారు.

## కొత్తపల్లి గ్రామంలో విషాదం

- తల్లికూతురు బావిలో దూకి ఆత్మహత్య




**చేవెళ్ల// జులై 17 ( ప్రజావాణి)** ఓ తల్లికూతురిని బావిలోకి తోసి తాను దూకిన ఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాలు ప్రకారం వికారాబాద్ జిల్లా తాండూర్ కు చెందిన సుధాకర్ వసంత దంపతులు కొత్త గ్రామంలో స్థిరపడ్డారు. గురువార రాత్రి భార్య భర్త మధ్య గొడవ జరిగి తల్లి వసంత (35)కూతురు నవ్య (15)10 సంవత్సరాల కుమారుడిని బావిలోకి తోసి తాను దూకింది. బాలుడు(10)చెట్టు కొమ్మకు చిక్కుకివడంతో తప్పించుకుకోగా తల్లి కూతురు మరణించారు. మృతదేహాలను బయటకు తీస్తున్నారు. ఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# రూ.3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం వేగవంతం

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 17** నాణ్యతతో పనులు పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి చెరువు కట్ట వద్ద రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బందంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్‌కు మరింత ఆకర్షణ తీసుకురావడానికి చెరువుపై తీగల వంతెన (సస్పెన్షన్ బ్రిడ్జ్) నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మినీ ట్యాంక్ బండ్‌ను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా సుందరీకరించి అభివృద్ధి చేస్తున్నామని, బందంపల్లి చెరువు కట్ట అభివృద్ధికి అవసరమైతే అదనపు నిధులు కూడా తీసుకువస్తామని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నుగిల్లా మల్లయ్య మున్సిపల్ కమిషనర్,ఆకుల వెంకటేష్ స్థానిక కౌన్సిలర్, సంబంధిత అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ పురేళ్ళ శైలజ సుధాకర్ ,గుజ్జుల కుమార్ శ్రీకాంత్ వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,భూతగడ్డ సంపత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే మా లక్ష్యం:

- సలేంద్ర కొమరయ్య




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 17**నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తాం తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతల స్వీకరణ తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా పనిచేస్తూ, పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. దశాబ్దాలుగా రాజకీయంగా వెనుకబడిన బీసీలకు పార్టీ ప్రకటించిన విధంగా 50 శాతం రాజకీయ వాటా కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే, పార్టీ ప్రతిష్ఠాత్మక 'పంచజన్యం' కార్యక్రమాలను ప్రతి గడపకు చేరవేస్తామని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు, ప్రజా సంఘాలను సమన్వయం చేసుకుంటూ రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేసి ప్రజల గొంతుకగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సలేంద్ర కొమరయ్య నియామకాన్ని జిల్లా పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు స్వాగతిస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీని మరింత పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బొంగోని శంకరయ్య గౌడ్, ఉస్తాం శ్రీనివాస్ ముదిరాజ్, బొంకూరి సుభాష్, కల్వల తిరుపతి, చిట్టుమల్ల హనుమాండ్లు, చిలుక ఆనంద్, గడ్డం వెంకటేష్, ఎంచెర్ల స్వామి, పిల్లి శివ, పల్లె శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, రాజ్‌కుమార్ యాదవ్, విశ్వతేజ, కల్వల రవీందర్, కారుపాకాల రాజేందర్, కారుపాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- ఆది శ్రీనివాస్ సహకారంతో మారనున్న పట్టణ రూపురేఖలు: చైర్మన్
- వేములవాడలో వైభవంగా మత్తడి పోచమ్మ, బద్ది పోచమ్మల బోనాలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాల సమర్పణ..
- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 జులై 2026**వేములవాడ పట్టణంలోని తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మత్తడి పోచమ్మ -- శ్రీ బద్ది పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ సాగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పలువురు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధులకు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ?అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ఆషాఢ మాస బోనాల పండుగ ఒక ప్రతీక అని కొనియాడారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న మరికొద్ది రోజుల్లో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కూరగాయల కొమురయ్య,నామాల పోచేట్టి,అగయ్య,బోందిల మహేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారుల వేధింపులు భరించలేక పోడు రైతు ఆత్మహత్యాయత్నం

- రైతుల జోలికొస్తే ఉద్యమం తప్పదని కట్కూరి సందీప్ హెచ్చరిక



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 17** వేమనపల్లి/నెన్నెల,వేమనపల్లి మండలం చామన్‌పల్లి గ్రామానికి చెందిన తిరుపతి అనే పోడు రైతు అటవీ శాఖ అధికారుల వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తాను సాగు చేస్తున్న భూమిలోకి వెళ్లకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంతో మనస్తాపానికి గురైన ఆయన ఈ చర్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు వెంటనే స్పందించి తిరుపతిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన పెద్దపల్లి పార్లమెంట్ మాజీ ఎంపీ అభ్యర్థి కట్కూరి సందీప్ అటవీ శాఖ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లో జోక్యం చేసుకుని వేధించడం, తప్పుడు కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. నెన్నెల మండలంలోని నెన్నెల శివారులో సర్వే నంబర్లు 671, 672లో సుమారు 1,500 ఎకరాల ప్రభుత్వ (పరంపోగు) భూమిని గత 30 ఏళ్లుగా అనేక మంది రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఆ భూములకు ప్రభుత్వం పట్టాలు కూడా మంజూరు చేసిందని, అప్పటి నుంచి రైతులు నిరంతరాయంగా సాగు చేస్తున్నారని చెప్పారు. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు రైతులపై తప్పుడు కేసులు నమోదు చేసి, సాగు చేయకుండా అడ్డుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో పేద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తే సహించబోమని, రైతుల సమస్యలు పరిష్కరించకపోతే బాధితులతో కలిసి అటవీ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కట్కూరి సందీప్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత రైతులతో కలిసి వారి సాగు భూములను పరిశీలించి, సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంది: నిఘా వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలి: ఎస్పీ



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై :17** కందిలోని సెంట్రల్ జైలును జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జైలు భద్రతా ఏర్పాట్లు, ఖైదీల పరిస్థితులను ఆయన సమీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ, జైలులోని ఖైదీల ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జైలు అధికారులను ఆదేశించారు. నిషేధిత, హానికరమైన వస్తువులు జైలు లోపలికి రాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని సూచించారుజైలులో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తున్నామని ఎస్పీ పారితోష్ పంకజ్ తెలిపారు. జైలు సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు

శనివారం, జూలై 18, 2026
మన సమస్త ప్రజావాణి తెలుగు డైలీ



# సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం...

- ప్రారంభించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 17**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం-బోలేపల్లి గ్రామాల మధ్య మూసి నదిపై నిర్మించనున్న సంగెం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజు ప్రారంభించారు. పనులు ప్రారంభించే ముందు భీమలింగం కట్ట వద్ద శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి , కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్త యితే సంగెం , బోల్లేపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు



అన్ని కాలాల్లో సురక్షితమైన రాకపోకలు అందుబాటు లోకి వస్తాయని పేర్కొన్నారు. సుమారు రూ. 50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ బ్రిడ్జికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనా ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారని , రాష్ట్ర రోడ్లు ఽ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తో పనులు ప్రారంభ మయ్యేలా సహకరించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే , ఈ బ్రిడ్జి శంకుస్థాపన కార్య క్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించేలా చర్యలు తీసు కుంటామని , ప్రస్తుతం నిర్మాణ పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే వెల్లడించారు.భువనగిరి నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని , ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో , నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో పాలకుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, ఈఈ ఆర్అండబి సరిత రాణి , భువనగిరి నియోజకవర్గ ప్రజా ప్రతి నిధులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , అధికారులు , గ్రామ పెద్దలు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను వేగవంతం చేసి డిజిటలైజ్ చేయాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు.శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అల్వాల్ మండలంలోని 9వ నంబరు పోలింగ్ స్టేషన్ దగ్గర నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. తీసుకున్న ఫారాల డిజిటలైజ్ ఏవిధంగా చేస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూపర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. రోజువారీ టార్గెట్ ను ఏ విధంగా పూర్తి చేయాలో అవసరమైన సలహాలు సూచనలు కలెక్టర్ బిఎల్ఓలకు ఇచ్చారు.

# వికలాంగుడైన స్వామి నాయక్ ప్రతిభ అమోహం...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రశంసలు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 17**జనగామ జిల్లా దేవ రుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శరీరక వికలాంగుడు స్వామి నాయక్ అసాధారణ ప్రతిభను యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండలో చూసిన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అబ్బుర పడ్డారు. చేతులు లేక పోయినా , కాళ్ల వేళ్ల సహాయంతో మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఆపరేట్ చేయడంతో పాటు , అదే కాళ్ల వేళ్లతో తెల్ల కాగితంపై "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు" అని రాయడం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.స్వామి నాయక్ ప్రతిభను అభినందించిన బీర్ల ఐలయ్య , జనగామ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆయనకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు అందేలా చర్యలు



తీసు కోవడంతో పాటు , బెట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి నాయక్‌ను శాలువాలతో సన్మానించి



ఆయన ఆత్మ విశ్వాసం , పట్టుదలను బీర్ల ఐలయ్య ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# నంగునూరులో డ్రై డే--ఫ్రైడే కార్యక్రమం నిర్వహణ



**ప్రజావాణి,నంగునూరు, జులై 17:** సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామంలో డెంగీ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు శుక్రవారం డ్రై డే--ఫ్రైడే కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిల్వ నీరు దోమలు చేరకుండా చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జీపీఎం బిందు సామ్రాజ్యం, ఏఎన్ఎంలు రజిత, అంగన్‌వాడీ టీచర్లు సుద్దాల లక్ష్మి, విమల, ఆశ కార్యకర్త యాదవ్వ, గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్, రాగుల వెంకట నర్సు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జగన్నాథుని రథయాత్ర...

- భువనగిరిలో మారు మోగిన జగన్నాథ నామస్మరణ.
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం.. ఘనంగా అన్న ప్రసాద వితరణ.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 17** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భక్తి వేదాంత ఇన్‌స్టిట్యూట్ పరమ హంస ప్రభుజి నాయక్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. జగన్నాథుని నామస్మరణ తో భువనగిరి పట్టణ పురవీధులు మారు మోగగా , స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు , భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించు కుని రథయాత్రలో పాల్గొన్ని రథాని లాగి ఆనంద పరవశులైనారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ రథయాత్రకు ఈసారి కూడా విశేష స్పందన లభించింది. ఉదయం భక్తి వేదాంత ఇన్‌స్టిట్యూట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి , అనంతరం జగన్నాథ స్వామివారి రథాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో లాగుతూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. గంజ్ మార్కెట్ యార్డ్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి ప్రారంభమై భువనగిరి పట్టణ పుర వీధుల గుండా



సాగుతూ గోవింద నామస్మరణల మధ్య శోభాయమానంగా కొనసాగి ,తిరిగి భక్తి వేదాంత ఇన్‌స్టిట్యూట్ వద్దకు చేరుకోవడంతో ముగిసింది. రథయాత్ర సందర్భంగా పలువురు స్థానిక ప్రజాప్రతి నిధులు , నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భక్తి వేదాంత కమిటీ సభ్యులు తాగునీరు , వైద్యసేవలు, ఇతర మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమం



ప్రశాంతంగా జరిగేందుకు భువనగిరి పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి,ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జగన్నాథుని రథయాత్రను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావడంతో భువనగిరి ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో కళ కళలాడింది.

# ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడులు సాధించాలి: ఏఈఓ సాయి వర్మ

**నంగునూరు, జులై 17:**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో ఎల్‌నీనో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సాయి వర్మ సూచించారు.



వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకుంటే రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ఉద్రిక్తత.. సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై 17:** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మైక్రో బాక్స్ పరిశ్రమలో ఉద్యోగాల నుండి తొలగించబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకుని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. పరిశ్రమ యాజమాన్యం అన్యాయంగా కార్మికులను తొలగించిందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కార్మిక హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు.నిరసనలో భాగంగా కార్మికులు కలెక్టరేట్ ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు మరియు నిరసనకారుల మధ్య వాగ్వాదం



చోటుచేసుకుంది. అనంతరం పరిస్థితి అదుపులోకి తీసుకువచ్చేం దుకు పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పరిశ్రమలో తొలగిం



చబడిన కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారుకార్మికుల డిమాండ్లపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు:






**కొమ్మురం భీం ఆసిఫాబాద్ జిల్లా** దహెగాం మండలం లోని ఇట్యాల గ్రామపంచాయతీలో రూ.10 లక్షల అంచనాతో నిర్మించిన సరస్వతి మహిళా సమాఖ్య భవనం బోర్లకుంట గ్రామంలో రూ. 20 లక్షల అంచనాతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనానికి ఎంఎల్సీ దండే విఠల్ తో కలిసి ప్రారంభోత్సవం చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఈ పనులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలిపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇట్యాల సర్పంచ్ గజ్జల జయలక్ష్మి, బోర్లకుంట సర్పంచ్ వెన్నంపల్లి స్రవంతి, భాజపా మండల అధ్యక్షుడు దామోదర్, ప్రధాన కార్యదర్శి రాపర్తి ధనుంజయ్, సర్పంచులు పోతరాజుల సతీష్,నాయికిని సత్యనారాయణ, నాయకులు ఎల్కరి దామోదర్,దీకొండ సత్తయ్య,సంజీవ్, నాయకిని సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారముతో వేగవంతంగా రోడ్డు విస్తరణ పనులు

- మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్





**మంథని నియోజక వర్గ ప్రతినిధి, జులై 17, ప్రజావాణి:**మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో, ఈరోజు కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంథనిని ఆదర్శ (మోడల్) పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.బ్రిడ్జి సమీపం నుంచి బస్ డిపో వరకు, అలాగే బస్ డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల రాకపోకలకు అనుకూలంగా 90 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనుల విజయవంతమైన అమలుకు స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ ఇదే విధంగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ నూతన సీఐగా ప్రవీణ్ రెడ్డి బాధ్యతల స్వీకారం



**అమీన్పూర్, జులై 17 (ప్రజావాణి):** అమీన్పూర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ప్రవీణ్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందించడం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం తమ లక్ష్యమని తెలిపారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రంగదాంపల్లిలో పోచమ్మ వార్షికోత్సవాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి





**ప్రజావాణి,సిద్దిపేట, జూలై 17:** సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి శ్రీ స్వయంభు ముత్యాల పోచమ్మ ఆలయం 10వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తుల కోలాహలంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ స్వయంభు ముత్యాల పోచమ్మ అమ్మవారి అనుగ్రహంతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, వి.ఆర్.ఆర్. టీం సభ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ' షాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 17**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ' షాప్‌ను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు , నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు పూలమాలతో ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రభుత్వ విప్ రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించి , అక్కడ అందుబాటులో ఉన్న ఫిల్టర్ కాఫీతో పాటు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో యువత ఉపాధి అవకాశాలను సృష్టించే విధంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. స్థానికంగా నాణ్యమైన సేవలు అందించే ఇలాంటి వ్యాపార సంస్థలు విజయ వంతం కావాలని ఆకాంక్షిస్తూ , షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు పరి శుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలు , సేవలు అందించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , వ్యాపారవేత్తలు , అభి మానులు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ బాలికలకు 'హెర్ వాయిస్'తో ఆత్మవిశ్వాసం నింపిన వాయిస్ 4 సంస్థ

- మహిళా సాధికారతకు బలమైన పునాది వేస్తున్న వాయిస్ 4 సంస్థ





**షాబాద్// జులై 17 (ప్రజావాణి )**మహాత్మ జ్యోతిబాపూలే బాలికల బీసీ వెల్ఫేర్ పాఠశాల షాబాద్ కు చెందిన పాఠశాలను మొయినాబాద్ మండలం తోలు కట్ట గ్రామంలో నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు వాయిస్ 4 సంస్థ ఆధ్వర్యంలో 'హెర్ వాయిస్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినుల కు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, విద్య ప్రాముఖ్యత, భద్రత, ఆరోగ్య అవగాహన వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అట్టడుగు వర్గాలకు చెందిన వేలాది మంది బాలికలకు ఈ కార్యక్రమంలో ద్వారా జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థినులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాఠశాల నిర్వాహకులు వాయిస్ ఫర్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షీలా రమణి, ఉపాధ్యాయ సిబ్బంది, వాయిస్ 4 గర్ల్స్ కోఆర్డినేటర్స్ మౌనిక, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ కీలక ఆదేశాలు

- ఎరువుల ధరల నియంత్రణ, పారాక్వాట్ నిషేధంపై స్పష్టమైన ఆదేశాలు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 17,ప్రజావాణి:** మంథని డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లతో శుక్రవారం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం లో మండల వ్యవసాయ అధికారులు బి. రామకృష్ణ (కమాన్‌పూర్), కె. శ్రీకాంత్ (రామగిరి), డాక్టర్ డి. నవ్య (మంథని)తో పాటు డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీఏ అంజనీ మిశ్రా మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులపై అదనపు భారం పడకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువులను అధిక ధరలకు విక్రయించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అలాగే పెసర, కంది, మినుములు వంటి ఆరుతడి పంటల విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు ఆదేశించారు. అలాగే, పారాక్వాట్ పురుగుమందు నిషేధంలో ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ దాని విక్రయం చేపట్టరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ అధికారులు సూచించారు.


# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్

- భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు
- మంత్రి శ్రీధర్ బాబు

**మంథని నియోజక వర్గ ప్రతినిధి, జూలై 17, ప్రజావాణి:**పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల (టీఆర్‌డబీ) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శు క్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర



ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TR&B Dept- National Academy of Construction - "Construction of NAC Skill Development Centre at Manthani of Peddapalli District - Administrative Sanction - Orders - Issued.

TRANSPORT, ROADS & BUILDINGS ( R.II) DEPARTMENT

G.O.Rt.No.396 Dated:17-7-2026
Read:-

From the Director General, NAC, Hyderabad Lr. No. NAC/ SDC/Manthani/, Dated 16-7-2026

ORDER:

In the circumstances reported by the Director General, National Academy of Construction, Hyderabad in his letter read above, and Government after careful examination of the matter, hereby accord administrative sanction for an amount of Rs.20.00 crores ( Rupees Twenty Crores Only) for the work "Construction of NAC Skill Development Centre at Manthani, Peddapalli District" and also accord permission to get the work executed through R&B Department without any supervision charges.

2. The amount sanctioned in the Para ( 1 ) above, shall be met from the corpus fund available with the National Academy of Construction, Hyderabad.

3 The Director General, National Academy of Construction, Hyderabad shall take further action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Director General, National Academy of Construction, Hyderabad.
Copy to:
The C.E. (R&B), Buildings, Hyderabad.
The P.S to Minister for R&B, C.
The P.S. to Spl.C.S. to Govt., TR&B.Department.
SF/SC.

//FORWARDED: BY ORDER//

# తుర్కపల్లి మండలంలో డ్రై డే - ఫ్రై డే కార్యక్రమాలు...

- పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కరరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 17**ప్రతి శుక్రవారం డ్రై డే-ఫ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం -- డ్రై డే-ఫ్రైడే కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్రామంలో పారి శుధ్య కార్యక్రమాలను పరిశీలించి , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామ ప్రజలు , అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలు , ఇతర పాత వస్తువులు , ఇతర వ్యర్థాలను తొలగించి దోమల వ్యాప్తిని అరి కట్టాలని తెలిపారు. డెంగ్యూ , మలేరియా వంటి సీజనల్ వ్యాధు లను నివారించడంలో ప్రతి శు క్రవారం నిర్వహించే డ్రై డే కార్య క్రమం కీలక పాత్ర పోషిస్తుందని



పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ ,చెత్త సేకరణ , మురుగు నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదే శించారు.పాఠశాలలో,అంగన్వాడిలో పరిసరా లు పరిశుభ్రంగా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఇంటి వద్ద



పరిశుభ్రత పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని , గ్రామాన్ని పరిశుభ్రంగా , ఆరోగ్యవంతంగా ఉంచేందుకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల ను వెంటనే సీజ్ చేయాలి.

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్
- ప్రైవేట్ స్కూళ్లకు తొత్తుగా మారిన ఎంఈఓ మరియు డిఇఓ
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సహాయ కార్యదర్శి రాజు,చాకలి అనిల్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై17:**పరిగి మండల పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రభుత్వ అనుమతులు లేకుండా 9వ,10వ తరగతులను నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ ఆరోపించింది.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల యాజమాన్యం అక్రమంగా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొంది.ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి(ఎమ్ఈఓ) కి ఫోన్ చేస్తే నాకు ఎటువంటి సంబంధం లేదు అని స్పష్టంగా చెప్పడం చూస్తుంటే ఎవరి కోసం పని చేస్తున్నాడో అర్థం కావడం





లేదు అన్నారు.జిల్లా విద్యాధికారికి ఫోన్ చేసిన ఫోన్ ఎత్తడం లేదని విద్యార్థులకు నష్టం కలగకుండా చూసుకోవలసిన అధికారులే చేతులు ఎత్తివేస్తే ఎవరికి చెప్పుకోవాలని అన్నారు.మండల,జిల్లా విద్యాధికారులు ఇద్దరు కూడా అనుమతులు లేవని చెప్పిన చర్యలు తీసుకోవలసిన అధికారులే విద్యార్థుల జీవితాలతో ఆడుతున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు.శ్రీ చైతన్య పాఠశాలపై ఎంఈఓ,డి ఈ ఓ లకు ఎందుకంత ప్రేమ అన్నారు. వెంటనే సంబంధిత కలెక్టర్ దీపక్ తివారి స్పందించి అధికారులతో పాఠశాలపై ఎంక్వైరీ నిర్వహించి,అనుమతులు లేకుండా





కొనసాగుతున్న 9వ,10వ తరగతులను నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ తక్షణమే స్పందించాలని ఎస్ఎఫ్ఐ కోరింది.అక్రమాలకు పాల్పడే విద్యాసంస్థలను ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ చరణ్,అనిల్,రోహిత్,అరవింద్,ప్రేమ్,శివ, సాయి,సచిన్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస బీజేపీ భరోసా నినాదంతో కోటగిరిలో రైతు నిరసన కార్యక్రమం

- కాళేశ్వరం,నిజాంసాగర్ జలాలపై పోచారం శ్రీనివాస్ రెడ్డి పెదవి విరపాలి.
- స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైడిమల్ లక్ష్మీనారాయణ.
- నిజాంసాగర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.
- జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు.
- రక్తంతో పంటలు పండించాలన్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి.
- నియోజకవర్గ సీనియర్ మార్సెల్లి ప్రకాష్ పటేల్.
- రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలి.
- మండల అధ్యక్షులు ఏముల నవీన్.

**కోటగిరి/ప్రజావాణి:-**అనేక పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పని చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి కాళేశ్వరం జలాలపై అలాగే నిజాంసాగర్ నీటి విడుదలపై పెదవి విరపాలని బిజెపి పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైడిమల్ లక్ష్మీనారాయణ అన్నారు. పంటలు ఎండుతున్న వేల ఆయకట్టు రైతులకు నిజాంసాగర్ నీటిని విడుదల చేసి ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు అన్నారు.రక్తంతో పంటలు పండించాలన్న సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలను విరమించు కోని రైతులకు క్షమాపణలు చెప్పాలని బాన్సువాడ నియోజవర్గ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు మార్సెల్లి ప్రకాష్ పటేల్ డిమాండ్ చేశారు.ఎల్నినో



దృశ్య కేంద్ర ప్రభుత్వ పథకమైన ఫసల్ బీమా యోజనాన్ని రాష్ట్రం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏముల నవీన్ పేర్కొన్నారు.శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతు గోస బీజేపీ భరోసా అనే నినాదంతో రైతు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం కోటగిరి తాహాసిల్దార్కి నిజాంసాగర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.ఎల్నినో ప్రభావం ఉంటుందన్న శాస్త్రవేత్తల ముందస్తు హెచ్చరికలను ఈ రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని.అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సమీక్షా సమావేశాలు నిర్వహించలేదని.పంట మార్పిడి చర్య లు చేపట్టలేదని. మందస్తుగా రైతులకు ఆరు తడి పంటలను సాగు చేయాలని అవగాహన సదస్సులు నిర్వహించలేదని అన్నారు.గత 45 రోజుల నుండి వర్షాలు లేక తక్కువ విస్తీర్ణంలో రైతులు వేసిన పంటలు ఎండిపోతు న్న ఇప్పటి వరకు అధికార యంత్రాంగం సాగు నీటి విడుద లపై స్పష్టత ఇవ్వకపోవడం సిగ్గుచేట న్నారు.తక్షణమే నిజాం సాగర్ నీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు పాలించిన పార్టీలు రైతు



లను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిన వారేననీ.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికా రంలోకి వస్తుందని.రైతు రాజ్యాన్ని ఏర్పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.యూరియా విషయంలో ఈ రాష్ట్ర ప్రభు త్వం వెంటనే ఆన్లైన్ ప్రక్రియను మూసివేసి ఆఫ్ లైన్ ద్వా రా ప్రతి ఎకరానికి మూడు బస్తాలు రైతులకు ఇవ్వాలని.రైతులకు 18 గంటల నాణ్యమైన విద్యుత్తు అందించాలని.రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా నాయకురాలు కులకర్ణి శ్యామల,బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు గూడూరి ప్రశాంత్ గౌడ్, పేరుక రామన్న,పుల్లల మోహన్ రావు, హౌగిరిరావు దేశాయ్, పార్వతి మురళి, సాయి కుమార్ గౌడ్,గుంజరి జగదీష్, శ్యామ్, వెంకటేష్,ఏముల గజేందర్, కుర్లెపు గంగాధర్,రేపల్లి సాయి ప్రసాద్,నడిపి రాజేష్,మామిడి శ్రీనివాస్,నరేష్, వడ్ల శ్యామ్,నల్లోల సాయిలు,తిరుమ లాపూర్ విజయ్,రాజు పటేల్,మక్క య్య,నాగనాథ్ పటేల్,పుప్పాల రవి, మేకల గంగాధర్,జగదీష్, సుంకిని సాయి లు,వినోద్ కుమార్,సాయి కుమార్,రమే ష్,ఎర్రోళ్ల గంగాధర్,హరికృష్ణ,మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలే కీలకం.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 17** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్ర వారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ స్తులు , ప్రజా ప్రతి నిధులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ భవనాన్ని పరిశీలించి గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ కార్యా లయాలు సమర్థవంతంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ను పంచాయతీ కార్యా లయంలోని



సర్పంచ్ కుర్చీలో స్వయంగా కూర్చో బెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అను గుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా



సర్పంచ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,అధికారులు , గ్రామ పెద్దలు , మహిళలు , యువకులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో మొక్కలు నాటిన చిట్టి చేతులు..!

- హాజరైన కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి రాధిక

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆవరణం శుక్రవారం చిట్టి చేతుల వన మహోత్సవ సంబరంలో మురిసిపోయింది. చిన్నారులు వనమహోత్సవ వేడుకను ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పాఠశాల మైదానంలో, రహదారులకు ఇరువైపులా పలు రకాల మొక్కలను నాటారు. నీడనిచ్చే మొక్కలు, పండ్ల మొక్కలు, అందంగా పూలతో ఉండే మొక్కలు, తదితర వివిధ రకాల మొక్కలను నగరంలోని వేరువేరు ప్రాంతాలలో నాటారు. మొక్కలతో నగరంలో పాఠశాల విద్యార్థులు వనమహోత్సవ చైతన్య ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన విద్యార్థులు ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల గుండా నిర్వహించి ప్రజలను వనమహోత్సవం గురించి చైతన్యపరిచారు. పాఠశాలలో మొక్కల ప్రయోజనాలను వివరిస్తూ ఇద్దరు విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వనమహోత్సవ ర్యాలీని ప్రారంభించగా ఖమ్మం కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సంకల్పంతో నిర్వహించాలని కోరారు. మొక్కలు పెంచడం ద్వారా మనకు దీర్ఘకాలంగా ప్రాణవాయువు లభిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు వనమహోత్సవాన్ని వేడుకోగా నిర్వహించడం ద్వారా ఇతర పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ











తమ పాఠశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని, ఈ ప్రాంతంలోని పెరిగిన చెట్లు తమ పాఠశాల విద్యార్థులు గతంలో నాటిన మొక్కల వల్లనే ప్రయోజనం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ముందు తమ పుట్టినరోజున తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థులందరికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గడువు సమీస్తున్న మందులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఆనంద్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఇటీవల జిల్లా వైద్య శాఖాధికారి గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆనంద్ శుక్రవారం నాడు సఫిల్ గూడ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ సఫిల్‌గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు.ఈ సందర్భంగా డా. ఆనంద్ ఓపీ రిజిస్టర్, ప్రయోగశాల రిజిస్టర్‌లను పరిశీలించి నమోదులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, మందుల నిల్వలు, బఫర్ స్టాక్ పరిస్థితిని పరిశీలించారు. ముఖ్యంగా గడువు సమీపిస్తున్న మందులను గుర్తించి, వాటి వినియోగంనిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.మాతా–శిశు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని, గర్భిణీల నమోదు, ప్రసవానంతర సేవలు,



శిశు టీకాల కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అదేవిధంగా క్షయవ్యాధి కేసులను గుర్తించడం, చికిత్సలో ఉన్న రోగులను నిరంతరం అనుసరించడం, వారికి అందజేయాల్సిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ప్రయోజనాలు



సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షయవ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.ఈ తనిఖీలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతో సాగు ఖర్చు తగ్గించి అధిక లాభాలు పొందొచ్చు:

- ఏఎంసీ చైర్మన్ కనకయ్య.
- గజ్వేల్ ఏడీఏ బాబునాయక్.

**రాయపోల్/సిద్దిపేటజూలై 17.(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామ రైతు వేదికలో శుక్రవారం ఎన్ఎంఎన్ఎఫ్ ఆధ్వర్యంలో సహజ వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ కనకయ్య, గజ్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు బాబునాయక్ హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. సహజ వ్యవసాయం ద్వారా సాగు వ్యయాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు నేల సారాన్ని పెంపొందించి, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, స్థానికంగా లభించే వనరులతో పర్యావరణహిత వ్యవసాయం చేయడమే ప్రకృతి వ్యవసాయం ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సహజ వ్యవసాయ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు



కలిగే ప్రయోజనాలను వివరించారు. సాగు ఖర్చు తగ్గడం, రసాయన ఎరువులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గడం, నేల సారం మరియు నీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడడం, దీర్ఘకాలంలో స్థిరమైన దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. అలాగే రసాయన అవశేషాలు తక్కువగా ఉన్న ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి రావడం, పర్యావరణ కాలుష్యం తగ్గడం, నేల, నీరు, గాలి నాణ్యత మెరుగుపడడం వంటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. శిక్షణలో జీవామృతం, బీజామృతం, నిమాస్త్రం, అగ్నియాస్త్రం, బ్రహ్మాస్త్రం తయారీ విధానాలు, వాటి వినియోగం, సహజ వ్యవసాయంలో





పాటించాల్సిన మెళకువలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం రైతుల సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ దివ్య కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు మల్లేశం, యాదగిరి, ఆత్మ డైరెక్టర్ జానీ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీషతో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిది చెక్కు పంపిణి



**వీర్నపల్లి జూలై 17 ప్రజావాణి:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో శు క్రవారం రోజు కంటం పవిత్ర కు 59 వేల 500 రూపాయల సి ఆర్ ఎఫ్ చెక్కును మండల నాయకులు కార్యకర్తలు పెడతానపెల్లి చంద్రమౌళి, భూక్య మదన్ నాయక్ జోగుల కాంతయ్య, భూత శ్రీనివాస్, దేశారాజు కుమార్, లెంకల రాజు, మల్లారపు లచ్చయ్య లతో కలసి అందజేశారు

## రేషన్ కార్డుదారులు జులై 31 లోగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి....!

- డిసిఎస్ఓ మల్లికార్జున బాబు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలోని రేషన్ కార్డుదారులు రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యులు తమకు కేటాయించిన చౌక ధరల దుకాణానికి వెళ్లి జూలై 31 లోగా బయోమెట్రిక్ ఈ–కేవైసీ పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలోని కొన్ని రేషన్ కార్డులలో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు మాత్రమే ఈ–కేవైసీ పూర్తి చేయగా, మిగిలిన వారు ఇంకా ఈ–కేవైసీ చేయించుకోలేదని గుర్తించినట్లు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందేందుకు ప్రతి కుటుంబ సభ్యుడి ఈ–కేవైసీ తప్పనిసరి అని, సందేహాలు ఉంటే సంబంధిత చౌక ధరల దుకాణం లేదా మండల పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులకు నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలే
- రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి
- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో

**జమ్మికుంట జూలై 17 (ప్రజావాణి)** బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సువర్ణ ఫంక్షన్ హాల్ లో జమ్మికుంట పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని మహిళలకు రైతులకు నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నే







కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు రానున్న రోజుల్లో బిజెపి జెండా తెలంగాణ రాష్ట్రంలో ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు ఈకార్యక్రమంలో శీలం శ్రీనివాస్ జీడి మల్లేష్ కైలాసకోటి గణేష్ రాజేష్ ఠాకుర్అడువాల కుమార్ నిరుపారాణి కేస స్వరూప బచ్చు శివ అప్పం మధు రవి గంగాభవాని ఆకుల తిరుపతి రాకేష్ ఠాకూర్ వొల్లాల సతీష్ కొండ్లె నగేష్ పోచయ్య తుర్పాటి శంకర్ శ్రీవర్తి ప్రవీణ్ నసీరుద్దీన్ పుల్లూరి ప్రశాంత్ లోకిని రాజేష్ అప్పాల రవిందర్ కొండపర్తి ప్రవీణ్ ఉడుగుల మహేందర్ యాంసాని సమ్మయ్య బొనగిరి ప్రణీత్ పనికారి రమేష్ సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## బిఎల్ఓ లతో కలిసి భోజనం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



- బండారి లక్ష్మా రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హెచ్ఎంటి నగర్ డివిజన్, నాచారం డివిజన్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు వీలుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నమస్తే హెచ్ఎంటి నగర్ నాచారం లోని పలు ప్రాంతాలలో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫామ్ నింపేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయించటం జరిగింది.హెల్ప్ డెస్క్ ల పనితీరును ఈ రోజు పర్యవేక్షించారు. బి ఎల్ ఓ లను అడిగి ఎంత ఫామ్స్ ఇచ్చారు ఎంతమంది తిరిగి సబ్మిట్ చేశారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం బిఎల్వోలతోపాటు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మరియు మేడల మల్లికార్జున్ గౌడ్ మేకల ముత్యం రెడ్డి విటల్ యాదవ్ మారయ్య కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డుకు చౌడేపల్లి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

**మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 17** ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చౌడేపల్లి మండలానికి చెందిన ఐదుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కేశవరెడ్డి తెలిపారు.ఎంపికైన వారిలో చారాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కరణం యువతేజ్, పరికిదొన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉప్పరపల్లి సింధు, విజయవాణి పాఠశాలకు చెందిన సాయిశ్రీ, రమ్య, మంజునాథ్ ఉన్నారని పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలోని ఎన్‌జేఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో వీరిని సత్కరించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి రూ.20 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను అందజేస్తారని ఎంఈఓ వెల్లడించారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను మదనపల్లికి తీసుకువచ్చేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



## అమ్మ ఫౌండేషన్ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడిలోగత 75 శుక్రవారాలుగా కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ





**జమ్మికుంట జూలై 17 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో గత 75 శుక్రవారాలుగా దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారుఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతు దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణను కొనసాగిస్తున్నామని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ఆలయంలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని డిస్పోజలు గ్లాసులు గాని వాడకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామనిమోదుగాకుల విస్తార్లలో భోజనాలు వడ్డిస్తున్నామని తెలియజేసినారుఅనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారుఈ అన్న ప్రసాద వితరణలోపాల్గొనాలను కునేవారు మా ఫోన్ నెంబర్లు 9908440540 9989737010 సంప్రదించగలరని అన్నారుఈ కార్యక్రమంలో అమ్మఫౌండేషన్ అధ్యక్షులుఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్.కర్రె స్వామి దూలం కనకయ్య కొలిపాక కనుకయ్య కొలిపాక ఎల్లయ్య, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్ అమ్మ ఫౌండేషన్ సభ్యులు బండారి సందీప్.దూలం వెంకటేష్ కొలిపాక నరేష్.దూలం సురేష్ గంజి వాసుగంజి శశికాంత్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**మంచిర్యాల, జూలై 17,ప్రజావాణి:**మంచిర్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, హక్కుల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. శుక్రవారం నస్పూర్ కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని సుమారు 2.5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ ప్రజలకు రాజ్యాంగ బద్ధమైన సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద అందరికీ పని కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘాలకు రూ.20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలని పేర్కొన్నారు. అర్హులైన గిరిజనులకు సర్వే జరిపి ఆర్ఓఎఫ్ఆర్ (ROFR) పోడు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో విజిలెన్స్ కమిటీల పనితీరు వల్ల కేసులు తగ్గడం అభినందనీయమని, కేసుల త్వరిత విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో వేతనాలు, పీఎఫ్ అందించాలని ఆదేశించారు. లబ్ధిదారులందరికీ పథకాలు అందేలా చూస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## బట్టువారిపల్లి తిరుపతి గంగమ్మ ఆలయంలో విశేష పూజలు

- దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు




**మన ప్రజావాణి సదుం, జూలై 17**అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలం బట్టువారిపల్లిలో వెలసిన శ్రీ తిరుపతి గంగమ్మ దేవాలయంలో శుక్రవారం దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శక్తి క్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం జరిగే పూజల్లో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గజస్థంభం ఏర్పాటుకు నాయుడు ఆంజనేయులు, గ్రానైట్ పనుల కోసం నారాయణస్వామి దంపతులు, గ్రానైట్ పనివారికి ఆర్థిక సహాయం అందించిన దాతలు, ఆలయ ద్వారపు తలుపులకు పసుపులేటి వెంకటరమణ, ఇనుప కిటికీలు, తలుపులకు పసుపులేటి నారాయణ, ప్రధాన మండపం నిర్మాణానికి తుపాకుల రామయ్య, ఆలయ అభివృద్ధికి పసుపులేటి ఆంజనేయులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు కేశవులు, అమ్మవారి విగ్రహాన్ని అందించిన పసుపులేటి రవీంద్ర, కరెంటు సౌకర్యానికి పప్పు నారాయణ సహకారం అందించినట్లు తెలిపారు. ఆలయ నిర్వహణలో కార్యనిర్వాహకులు కటారి వెంకటరమణ, కటారి రామయ్య కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే రాఘవేంద్ర, తుపాకుల మహేష్, తుపాకుల రాఘవేంద్రతో పాటు ఆలయ సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని పూజారులు ఆశీర్వదించారు.

## వారాహి నవరాత్రుల్లో వైభవంగా స్వయంభు శ్రీ వైష్ణవి దేవి పూజలు



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 17:** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వారాహి నవరాత్రుల మూడవ రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి, విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. చౌడేపల్లి, పుంగనూరు పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వారాహి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు శాతం పెంచండి

- జిల్లా సమన్వయకర్త జయప్రకాష్ నాయుడు.

**చిత్తూరు జూలై 17: ప్రజావాణి** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ప్రవేశాల షెడ్యూల్ ను 2026-27 విద్యా సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాల నోటిఫికేషన్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం చిత్తూరు నందు ఓపెన్ స్కూల్ సొసైటీ చిత్తూరు జిల్లా సమన్వయకర్త జయప్రకాష్ నాయుడు శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభమైనందున డీఈఓ కార్యాలయము నందు ఏర్పాటుచేసిన ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియ లో ముఖ్యఅతిథిగా జిల్లా సమన్వయకర్త జయ ప్రకాష్ నాయుడు, మరియు ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రం నుండి విచ్చేసినటువంటి కోఆర్డినేటర్లు మండల విద్యాశాఖ అధికారులు డివిజన్ విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని పాంప్లెట్ మరియు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం డిసిఓ తో పాటు పలువురు ఏఐ కోఆర్డినేటర్లు, ప్రైవేట్ కళాశాల కరస్పాండెంట్లు పాల్గొని ర్యాలీగా పి సి ఆర్ ఉన్నత పాఠశాల వరకు వెళ్లడం జరిగింది. అనంతరం పిసిఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ ప్రోగ్రాం ఏఐ కోఆర్డినేటర్ల సమావేశంలో డి సి ఓ జయ ప్రకాష్ నాయుడు పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ అడ్మిషన్



జూన్ 29 నుంచి జూలై 30 వరకు అలస్య రుసుం లేకుండా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఓపెన్ స్కూల్లో అభ్యర్థులు 10వ ప్రవేశాల కోసం అభ్యర్థి గతంలో ఏదైనా పాఠశాలలో చదివిన రికార్డ్ షీట్, టి సి కాపీలను జత చేయాలని, ఇంటర్మీడియట్ కు 10వ తరగతి మార్కుల జాబితా, టిసి, కుల ధ్రువీకరణ పత్రము ఆధార్ కార్డు కాపీలను జత చేయాలని ఆయన తెలిపారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల శాతం పెంచాలని, రెగ్యులర్ గా చదివే పిల్లలకు అనేక కళాశాలలు ఉన్నాయని, చదువు మధ్యలో ఆపివేసి, పూర్తి కాని వారు ఓపెన్ స్కూల్ చేరి పూర్తి చేసుకోవడానికి చక్కని అవకాశం ఉందని తెలియజేశారు. ఐదు సబ్జెక్టులలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వెసులుబాటు కల్పించిందని అన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు సంవత్సర కాలంలో 30 రోజులు తరగతులు నిర్వహించాలని, జిల్లాలోని స్టడీ సెంటర్లు ప్రతి ఆదివారం తెరచి ఉంచాలని, కోరారు. అసైన్మెంట్ పరీక్షలు కాల పట్టిక ప్రకారం నిర్వహించాలని అధ్యయన కేంద్రానికి సంబంధించి అన్ని రిజిస్టర్లను సక్రమ నిర్వహించాలని, మరియు ఉత్తీర్ణత శా తాన్ని పెంచడానికి ప్రతి అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు కృషి చేయాలని తెలియజేశారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా అన్ని గ్రామాలను సందర్శించాలని డ్వాక్రా గ్రూపుల్లో మరియు చదువు మధ్యలో ఆపివేసిన వారి వివరాలు సేకరించి ఓపన్ స్కూల్లో చేర్చి అడ్మిషన్ల సంఖ్యను గత ఏడాది కన్నా రెట్టింపు చేయాలని తెలిపారు. తదుపరి అందరూ ముక్త కంఠముతో అడ్మిషన్ శాతం పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం గంగవరం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చెంగల్ రెడ్డి, చిత్తూరు విద్యా జూనియర్ కళాశాల కరస్పాండ్ నవీన్ కుమార్, విశ్వేశ్వర జూనియర్ కళాశాల బాలాజీ, మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ శాతం పెంచుతామని తరగతులు సక్రమంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ సాయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వాసు, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, విజ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్, జానకిరామ్ రెడ్డి ఏఐ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,జూలై 17, ప్రజావాణి:**మంచిర్యాల జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు




స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జిగా వాసిలి చంద్రశేఖర ప్రసాద్ మీడియా ఆత్మీయ సమ్మేళనం

**శేరిలింగంపల్లి నియోజకవర్గం జూలై 17(ప్రజావాణి):**తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా శ్రీ వాసిలి చంద్రశేఖర ప్రసాద్ నియమితులయ్యారు ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసిలి చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ నేను గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాల్లో బి ఆర్ఎస్ పార్టీ తరపున పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను జిల్లా అధ్యక్షుడిగా కార్యదర్శిగా పనిచేశాను అయినా కానీ బి ఆర్ఎస్ పార్టీ నాకు సరియైన గుర్తింపును ఇవ్వలేదు నేను చాలా సేవా కార్యక్రమాలు సొంత డబ్బులతో కార్యకర్తలకు సహాయం చేశాను వారి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి వైద్య సహాయం చేశాను మరియు అంబులెన్స్ ఇప్పించాను. పెద్ద కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేశాను అదేవిధంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండేవాడిని అయినా కానీ బి ఆర్ఎస్ పార్టీ నాకు సరైన గుర్తింపు ఇవ్వలేదు. నేను గత 20 రోజుల క్రితం తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరాను ఈ కొద్దిరోజుల్లో మా అధ్యక్షురాలు కవితక్క నన్ను గుర్తించి శేర్లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నన్ను నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను నా పార్టీ నాయకులు, కార్యకర్తలు



అందరిని కలుపుకొని అనేక కార్యక్రమాలు జెండా ఆవిష్కరణలు చేస్తామని ప్రతి కాలనీలో టిఆర్ఎస్ జండా కట్టిస్తామని వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని కార్పొరేట్లో పోటీ నిలబడి గెలుస్తామని మా సాయ శక్తుల కృషిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కూడా గెలుస్తామని దిమా వ్యక్తం చేశారు. మీడియా మిత్రులకు మీ అందరి సహాయ సహకారాలు మాకు అందించాలని సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకురాలు లావణ్య మాట్లాడుతూ నేను గత 12 సంవత్సరాలుగా మా అధ్యక్షురాలు కవితక్క వెంబడి ఉన్నాము తెలంగాణ జాగృతి కార్యక్రమంలో బతుకమ్మను




ఊరువాడ పల్లెకు విస్తరించి తెలంగాణలో కవితక్క బ్రాండ్ ఒక వెలుగు వెలిగింది ఇప్పుడు పార్టీ పెట్టి ప్రజల్లో అనునిత్యం ప్రజల కోసమే పాదయాత్రలు పోరాటాలు చేస్తున్న ఒక మహిళ నాయకురాలుగా మీరందరూ ఆశీర్వదించాలని, అలాగే శేర్లింగంపల్లిలో చంద్రశేఖర్ ప్రసాద్ అన్నను గెలిపించుకోవాలని మా కార్యకర్తలందరూ. మీడియా మా పార్టీకి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు మీడియా మిత్రులు పాల్గొన్నారు

# మేడేపల్లి లోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య జోన్ ఇన్చార్జి ధర్మానాయక్ గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి జగన్నాథం మేడేపల్లి గ్రామ అధ్యక్షులు కుంచపు లింగయ్య బీసీ సెల్ అధ్యక్షులు బొంత ఉపేందర్

**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూలై 17** ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్రఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలో 31 లక్షల విలువగల 103 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతున్నది.. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిగొండ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య మరియు జోన్ ఇంచార్జ్ ధర్మానాయక్ ఆధ్వర్యంలో మేడేపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచపు లింగయ్య అధ్యక్షతన 1,65,000 విలువగల ఏడు చెక్కులను పంపిణీ చేయడం జరిగినది.

లబ్ధిదారుల వివరాలు




1. చిలుకూరి లక్ష్మి-18000
2. కొల్లు సునీత-27000
3. చిలుకూరి పిచ్చయ్య-16000
4. మడుపల్లి లక్ష్మీనారాయణ-27500
5. కొత్తపల్లి నర్సమ్మ-25000
6. మేళ్లచెరువు ఉపేందర్-19000
7. బొడ్డు రాములు-32500

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి జగన్నాథం,మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ గుణగంటి సత్యనారాయణ వార్డు మెంబర్లు జూలకంటి సంజీవరెడ్డి కొలికపంగు మాధవరావు బొడ్డు నాగరాజు బొడ్డు శంకర్, మేడేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బొంత ఉపేందర్ సోషల్ మీడియా ప్రతినిధులు పాషా,నాగేశ్వరావు, జూలకంటి వెంకటరెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

తమ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసినందుకు భట్టి విక్రమార్క లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఈశ్వరమ్మ యాదవ్ ను దూషించిన రెడ్డి కులస్తుల వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాబిసి జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో
- బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్





**జమ్మికుంటజూలై 17 (ప్రజావాణి)**యాదవ సామాజిక వర్గానికి చెందిన బీసీ బిడ్డ ఈశ్వరమ్మ యాదవును దూషించిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని హుజూరాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్నఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలోపాల్గొన్న బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్.మాట్లాడుతూ స్వాతంత్రము లభించి 79 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీల పైన అగ్రకులాల ఆగడాలు రోజు రోజుకు పెచ్చు పెరుగు తున్నాయే తప్ప తగ్గడం లేదు?అని ఆవేదన వ్యక్తం చేస్తూ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి గుడి పాలకవర్గ సభ్యురాలిగా నియమింపబడినఈశ్వరమ్మ యాదవ్ సన్మాన కార్యక్రమం ఫ్లెక్సీలో తన పేరును పెట్ట లేదన్న అక్కసుతో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శివ చరణ్ రెడ్డి ఈశ్వరమ్మ ను దుర్భాషలాడడాన్ని గర్హిస్తూ ఇటువంటి మాటలు మానుకోవాలని శివ చరణ్ రెడ్డిని హెచ్చరిస్తూ కుల పరంగా దూషించిన అతనిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 60శాతం పైగా ఉన్న బీసీలు ఏకమై ఐకమత్యంతో ముందుకు కదిలినప్పుడు మాత్రమే అగ్రకులాల వారిని ఎదిరించగలుగుతామనిఅభిప్రాయపడినారు. పార్టీలకు పదవులకు అతీతంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు ఐకమత్యంతోరాజ్యాధికారాన్ని దక్కించుకున్నప్పుడు మాత్రమే అగ్రకులాలను ఎదిరించే శక్తి పొందగలుగు తామని ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల బిడ్డలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వన్నాల శివాజీ బీసీ జేఏసీ కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఇప్పకాయల సాగర్ కొలిపాక క్రాంతి కుమార్ మావునూరి ప్రవీణ్ కుమార్ బీసీ నాయకురాలు దేవసాని ప్రియదర్శిని స్వేరో నాయకులు అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ ప్రజా సంఘాల నాయకులు రామ్ సారయ్య గడప రాజు మేకల రవి దొంత హరికిషన్ సొల్లు శంకర్ బుదారపు కుమారస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యా హక్కు చట్టం అమలుకు విద్యార్థుల గర్జన పోస్టర్ ఆవిష్కరణ






**మన ప్రజావాణి పుంగనూరు, జూలై 17** విద్యా హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "విద్యార్థుల గర్జన" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం పుంగనూరు ప్రభుత్వ బసవరాజ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు వెంకట్ యాదవ్ విద్యార్థుల చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఈ నెల 27న పుంగనూరులోని జ్యోతిరావు పూలే సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు విద్యార్థుల మహా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో రాష్ట్ర, జాతీయ స్థాయి విద్యార్థి నాయకులతో పాటు ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జాతీయ అధ్యక్షుడు డా. యు.ఎన్.ఆర్. పాల్గొని విద్యార్థుల హక్కులు, విద్యా హక్కు చట్టం అమలుపై ప్రసంగిస్తారని చెప్పారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత, మేధావులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో నీ మెడికల్ షాపుల్లో నిబంధనలు పాటించడం లేదు..

- కొన్ని మెడికల్ షాపుల్లో యాజమానులకు తగిన అనుమతులు లేవు..
- కొన్ని మందులు షాపులే మినీ ఆసుపత్రులుగా వైద్యము ..
- జోక్యం చేసు కోనీ డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో నీ మెడికల్ షాపుల్లో యాజమానులు నిబంధనలు పాటించడం లేదు.. సంతలో సరుకులు కొనుగోలు చేసినట్లుగా ఇక్కడ మందులు షాపులు ల్లో నీ మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.. మెడికల్ నిబంధనలు లేకుండా మందులు షాపులు అమ్మకాలు చేస్తున్న అధికారులు జోక్యం చేసుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.దీనికి సంబంధించిన కొన్ని మందులు అమ్మకాలకు నిబంధనలు ప్రకటించారు ..ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఈ మందులు కొనుగోలుకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పని ఉండాలని అలాగే 12 శాతానికి పైగా ఇథైల్ ఆల్కహాల్ ఉన్న మందులను షాపుల్లో అమ్మకాలపై అక్షలు ఉన్నాయి ..ప్రజల ఆరోగ్యం కోసం కేంద్రం నిర్ణయం తీసుకుంది .కొన్ని దగ్గు సిరప్‌లు, టానిక్‌లు వంటి మందుల్లో ఆల్కహాల్ శాతం ఎక్కువగా ఉండటంతో వాటిని కొందరు వైద్య అవసరాలకు కాకుండా దుర్వినియోగం చేస్తున్నట్లు ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మందుల విక్రయంపై మరింత కఠినమైన నిబంధనలు అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.మెడికల్ షాపులు పాటించాల్సిన నిబంధనలు..కొత్త మార్గదర్శకాల ప్రకారం.. రిజిస్టర్డ్ వైద్యులు ఇచ్చిన చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ ఉన్నప్పుడే ఈ మందులను మెడికల్ షాపులు విక్రయించాలి. అలాగే ప్రతి విక్రయానికి సంబంధించిన వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, ప్రిస్క్రిప్షన్ కాపీలు, విక్రయ రికార్డులను కనీసం మూడు సంవత్సరాల పాటు భద్రపరచాలి. అవసరమైతే ఔషధ నియంత్రణ అధికారులు పరిశీలించేందుకు ఈ రికార్డులను అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి అధికారులు జోక్యం చేసుకొని అసలు విషయం బయటకు తేవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు...

# జోగిపేట 14వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఎప్పుడు? మురికి కాలువలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు







**మన సమగ్ర ప్రజావాణి జులై 17(జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట, ఆందోల్ మండలం: జోగిపేట పట్టణంలోని 14వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రతి వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వార్డులోని మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు అధికంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారాయి. చిన్నారులు, వృద్ధులు, మహిళలు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాలువలపై ఉన్న సిమెంట్ మూతలు కూడా పలు చోట్ల విరిగిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలువలను శుభ్రపరచడంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను తక్షణమే ప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# మై భారత్ -విక్షత్ భారత్ రిజిస్ట్రేషన్ డ్రైవ్' పోస్టర్‌ను ప్రారంభించిన..

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ,



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,జూలై 17:**బుధవారం కలెక్టరేట్‌లో 'మై భారత్ --విక్షత్ భారత్ ఇంటెన్సివ్ యూత్ రిజిస్ట్రేషన్ అండ్ అవేర్‌నెస్ డ్రైవ్'పోస్టర్‌ను అధికారికంగా ప్రారంభించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట చారి,రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఓ)వాసు చంద్ర,ట్రైనీ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గట్టు,వికారాబాద్ జిల్లా'మై భారత్'డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ బసుత్కర్,మరియు'మై భారత్' సిబ్బంది సభ్యుడు శ్రీశైలం యాదవ్ సమక్షంలో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వికారాబాద్ జిల్లా యువత'మై భారత్' పోర్టల్‌లో నమోదు చేసుకుని,దేశ నిర్మాణం,స్వచ్ఛంద సేవ,నైపుణ్యాభివృద్ధి,మరియు యువత భాగస్వామ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.'విక్షత్ భారత్'దార్శనికతకు దోహదపడే అర్థవంతమైన అవకాశాలతో యువతను అనుసంధానించడమే.ఈ రిజిస్ట్రేషన్ డ్రైవ్ లక్ష్యమని ఆయన చెప్పారు.జిల్లా వ్యాప్తంగా నమోదు మరియు అవగాహన కార్యక్రమాన్ని ఘన విజయం సాధించేందుకు విద్యాసంస్థలు, యువజన సంఘాలు,స్వచ్ఛంద కార్యకర్తలు తమ మద్దతును అందించాలని అధికారులు ప్రోత్సహించారు.

# ఢిల్లీలో డీ-రిజిస్టర్ చేసిన వాహనాల కొనుగోలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఒక వాహనం స్వాధీనం.
- తిరుపతి జిల్లా రవాణా శాఖ హెచ్చరిక





ప్రజలు పాత వాహనాలు కొనుగోలు చేసే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా రవాణా శాఖ విజ్ఞప్తి చేస్తోంది.ఇటీవల ఢిల్లీలో డి-రిజిస్టర్ (De-Registered) చేయబడిన వాహనాలను కొందరు వ్యక్తులు ఇతర రాష్ట్రాలకు తీసుకువచ్చి, నకిలీ లేదా తప్పుడు పత్రాల ఆధారంగా చట్టబద్ధమైన వాహనాలుగా చూపిస్తూ విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుతోంది.డి రిజిస్టర్ అయిన ఢిల్లీ వాహనాన్ని మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్ రావు స్వాధీనం చేసుకొని మంగళం డిపోకు తరలించారు. ఇటువంటి వాహనాలను కొనుగోలు చేయడం వల్ల కొనుగోలు దారులు చట్టపరమైన, ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్ (NGT) మరియు సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ఢిల్లీలో 10 సంవత్సరాలు పూర్తి చేసిన డీజిల్ వాహనాలు మరియు 15 సంవత్సరాలు పూర్తి చేసిన పెట్రోల్ వాహనాలు డీ-రిజిస్టర్ చేయబడుతున్నాయి. ఒకసారి అధికారికంగా డీ-రిజిస్టర్ చేసిన వాహనాలకు సాధారణంగా తిరిగి రిజిస్ట్రేషన్ పొందే అవకాశం ఉండదు.అందువల్ల వాహనం కొనుగోలు చేసే ముందు సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో లేదా వాహన్ (VAHAN) పోర్టల్ ద్వారా వాహన రిజిస్ట్రేషన్ వివరాలు యాజమాన్య స్థితి మరియు చట్టబద్ధతను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు. అనుమానాస్పదంగా తక్కువ ధరకు విక్రయించే వాహనాలు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, డి రిజిస్టర్ చేయబడిన వాహనాలు తనిఖీల్లో గుర్తించబడినట్లైతే మోటార్ వాహనం చట్ట ప్రకారం ఆ వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వాహన కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండి ఇటువంటి అక్రమ లావాదేవీలకు దూరంగా ఉండాలని రవాణా శాఖ ఈ విషయంలో హెచ్చరిస్తోంది.వాహనం రిజిస్ట్రేషన్ స్థితిని PARIVAHAN.GOV.IN పోర్టల్ ను ఉపయోగించి సిటిజెన్ లాగిన్ ద్వారా పరిశీలించుకొనవచ్చును.అసలు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (RC), యాజమాన్య వివరాలు, పన్ను చెల్లింపులు మరియు ఇతర పత్రాలను ధ్రువీకరించుకొనవచ్చును.ఢిల్లీ లేదా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పాత వాహనాల విషయంలో సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో నిర్ధారణ చేసుకోవాలి.అనుమానాస్పదంగా తక్కువ ధరకు విక్రయించే వాహనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.వాహన కొనుగోలుదారులు సరైన ధ్రువీకరణ చేసుకొనకుండా వాహనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని, అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ సూచిస్తోంది. అనుమానాస్పద వాహనాల సమాచారం తెలిసిన వెంటనే సమీప రవాణా శాఖ కార్యాలయానికి లేదా పోలీసు శాఖకు తెలియజేయాలని కోరుతోంది.జిల్లా రవాణా శాఖాధికారితిరుపతి జిల్లా

# న్యూ లక్ష్మీపురం కేజీబీవీలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**ముదిగొండ జూలై 17 ప్రజావాణి ప్రతినిధి**ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి (DEO) ఉత్తర్వుల ప్రకారం, ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV) నందు ఇంగ్లీష్ మీడియంలో వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు అర్హులైన బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ (గా) బండారు ఇందిరా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఈ విద్యాలయంలో 6వ తరగతిలో 05 సీట్లు, 7వ తరగతిలో 05 సీట్లు, మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (పీజ) నందు 05 సీట్లు ఖాళీగా అందుబాటులో ఉన్నాయని, అర్హత గల విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మా విద్యాలయంలో చేరిన విద్యార్థిను లకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వసతి గృహ సదుపాయం, మెనూ ప్రకారం ప్రతిరోజు రుచికరమైన పౌష్టికాహారం,ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు మరియు యూనిఫార్ములు ప్రభుత్వం తరపున కల్పించబడ్డాయని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది పర్యవేక్షణలో అత్యుత్తమ భద్రతతో పాటు విద్యార్థినులలో సేవాభావం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా 'హెషీబ్ండ గైడ్స్' యూనిట్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల పనిదినములలో అవసరమైన ధృవీకరణ పత్రాలతో న్యూ లక్ష్మీపురం కేజీబీవీ విద్యాలయాన్ని నేరుగా సందర్శించి దరఖాస్తులు సమర్పించవలసిందిగా స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా సూచించారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 7981924151 నందు సంప్రదించగలరని కోరారు.

# అభివృద్ధికి ఆమడదూరంలో కాల్ నాయక్ తండా



**చెన్నారావుపేట జూలై 17 ప్రజావాణి** మండల కేంద్ర పరిధిలోని కోనాపురం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కాల్ నాయక్ తండా అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచింది. కొత్త జీపీగా ఏర్పడినా కనీస మౌలిక వసతులు లేక తండావాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి నెలకొంది. అంతర్గత డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోతుండటంతో దోమలు విజృంభించి, చిన్న పిల్లలు సైతం జ్వరాల బారిన పడుతున్నారు. స్థానిక నాయకులు సొంత పెత్తనాలతో కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యలను పట్టించుకోవడం లేదని తండావాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తండాలో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించి తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# వరి వద్దు.. ఆరుతడి ముద్దు

● ఎల్-నినో ముప్పుపై వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి హెచ్చరిక



**చెన్నారావుపేట జూలై 17 ప్రజావాణి** ఎల్–నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపు మళ్లాలని మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని కోనాపురం, అమీనాబాద్, జల్లి, హతీయ తండాలలో వాతావరణ మార్పులపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగునీటి కొరత, విద్యుత్ ఒత్తిడిని అధిగమించేందుకు తక్కువ నీటితో పండే చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారానే నష్టాల నుంచి గట్టెక్కవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మైదాం రాకేష్, రంజిత్, సుధాకర్, ఏఈఓలు శశికుమార్, తిరుపతి, కరిష్మా, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# రామవరం రైతులకు కరెంటు కష్టాలు

■ రామ గోస పడుతున్న రైతులు
■ పట్టించుకోని కరెంటు అధికారులు
■ నీళ్లు ఉన్న కరెంటు లేక నెర్రె బారిన నేలలు
■ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానిక రైతులు





**దంతాలపల్లి జూలై 17 (ప్రజావాణి)** స్థానిక మండలం రామవరం గ్రామంలో త్రీఫేస్ కరెంటు, రాక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు రైతుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెబుతున్న, అధికారుల అలసత్వం మూలంగా కరెంటు కోతలతో రైతుల పంట పొలాలు ఎండిపోయి నెర్రెలు బా రుతున్నాయి, దీని మూలంగా వేసిన పంట పొలాలు, ఎండిపోయి, గ్రామీణ రైతులు పంటకు పెట్టిన పెట్టుబడి కూడా తీరదేమో అని, నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. కానీ కరెంట్ అధికారులు మాత్రం, మొద్దు నిద్ర వీడడం లేదు, ఒకవైపు వాతావరణం అనుకూలించక రైతులు, వ్యవసాయం చేయాలా వద్దా అంటూ దిగులుపడుతుంటే, మరోవైపు వేసిన పంట పొలాల రైతులకు కరెంటు కష్టాలు అధికారులు తెచ్చి పెట్టడంతో, రైతుల పరిస్థితి "మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా"మారడం విశేషం. కావున జిల్లా కలెక్టర్ , స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, 24 గంటల కరెంటును, అందించాలని గ్రామీణ రైతులు యాట రాములు, సంటి కృష్ణమూర్తి, దైద ఉప్పలయ్య, పెద్ద సోమయ్య యాకయ్య దైద పూర్ణచందర్ పగిడిపల్లి శ్రీను మార్త విజయ్ మాలో బిచ్చు గుగులోతు పీక, తదితరులు కోరుతున్నారు.

# శ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో అర్చకుడిగా నియమితులైన నరగిరినాధుని నవీన్



**చిలుకూరు జులై 17(ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్చక పరీక్షలో చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామ అర్చకుడు అయిన నరగిరినాధుని నవీన్ ఎంపిక అయినారు. ఇట్టి సందర్భంగా దేవాలయ శాఖ అధికారుల చేతులమీదుగా ఎంపిక పత్రాన్ని స్వీకరించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నిత్యం దేవుని సేవలో అందుబాటులో ఉంటానని భక్తులకు, దేవస్థాన కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొనడం జరిగింది.

# ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి.. !

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు నీటి సామర్థ్యాన్ని బట్టి తక్కువ రోజుల్లో దిగుబడినిచ్చే పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పోచారం గ్రామంలో ఎల్ నినో ప్రభావం కారణంగా జిల్లా రైతాంగంలో నెలకొన్న ఆందోళన తొలగించేందుకు జిల్లా కలెక్టర్ పొలం బాట పట్టారు. రైతులతో మాట్లాడి వర్షాభావ పరిస్థితులు కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు వివరించారు. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రైతులు బోరు బావుల నీటి సామర్థ్యాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలను సాగు వైపు మొగ్గు చూపాలని అన్నారు. జూన్ నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ శాతం వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని, అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి, స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వరిసాగుకు బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలిపారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, వరి సాగు చేసి రైతులు నష్టపోకుండా ఉండేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని కావాలసిన నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు కావాల్సిన ఆరుతడి పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితుల్లో పంటలకు అనువైన స్వల్పకాలిక, కరువును తట్టుకునే వ్యవసాయ సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటల పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయలు, వివిధ రకాల సాగుపై దృష్టి సారించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసిల్దార్ డి. సైదులు, మండల వ్యవసాయ అధికారిణి ఆర్. వాణి, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు రేపు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన




**ప్రజావాణి // గోదావరిఖని** పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణుకుంట్ల ప్రవీణ్, నీలాదేవి, రాంబాబు నాయక్ రేపు ఉదయం 10 గంటలకు జిల్లాకు విచ్చేయనున్నట్లు పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, దావూ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమక్షంలో నిర్వహించే సమావేశంలో జిల్లా వ్యాప్తంగా దళిత, గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, వివిధ దళిత సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, విద్యార్థి నాయకులు, మేధావులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావాలని కవ్వంపెల్లి సతీష్, దావూ రమేష్ గోదావరిఖనిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు.

# ఇసుక ట్రాక్టర్ల బీభత్సం: డబుల్ రోడ్డునూ వదలని వైనం!

● తెల్లవారుజామున ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు



**ముదిగొండ జూలై 17 ప్రజావాణి ప్రతినిధి**రహదారులపై ఇసుక ట్రాక్టర్ల బీభత్సం పరాకాష్టకు చేరుకుంది. విశాలమైన డబుల్ రోడ్డును సైతం ఇసుక ట్రాక్టర్లు పూర్తిగా ఆక్రమించడంతో సాధారణ ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏకకాలంలో సుమారు 60 కి పైగా ఇసుక ట్రాక్టర్లు రోడ్డుపై బారులు తీరి వెళ్తుండటంతో ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. వివరాల్లోకి వెళితే...వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రానైట్ సీలింగ్ పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై ముదిగొండకు బయలుదేరాడు. ఆయన వనంవారి కిష్టాపురం దాటిన వెంటనే ఈ ఇసుక ట్రాక్టర్ల బీభత్సం ఎదురైంది. తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల మధ్య సమయంలో ఈ ఘటన జరిగింది. అది డబుల్ రోడ్ అయినప్పటికీ, ట్రాక్టర్ల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రెండు దారుల్లోనూ అటు వైపు ఒక ట్రాక్టర్, ఇటు వైపు మరో ట్రాక్టర్ చొప్పున సమాంతరంగా నడుపుతూ రోడ్డును పూర్తిగా దిగ్బంధించారు. ఒకవైపు చీకటి, మరోవైపు వెనుక వస్తున్న ద్విచక్ర వాహనాలకు కనీసం పక్కకు తప్పుకోవడానికి (సైడ్) కూడా దారి ఇవ్వకుండా డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. హారన్ కొడుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా, రోడ్డు మొత్తం తమదే అన్నట్లుగా సాగుతున్న ఈ ట్రాక్టర్ల మధ్య సదరు వ్యక్తి తీవ్ర భయాందోళనలతో ప్రయాణించాల్సి వచ్చింది. అసలే తెల్లవారు జాము సమయం.. దానికి తోడు భారీగా ఇసుక లోడుతో, నిబంధనలను గాలికొదిలేసి సాగుతున్న ఈ ట్రాక్టర్ల కారణంగా ఏ క్షణంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనదారులు వాపోతున్నారు. తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లు ఇంతలా బారులు తీరి డబుల్ రోడ్డును ఆక్రమిస్తున్నా అధికారుల పర్యవేక్షణ కరువైందన్న విమర్శలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తెల్లవారుజామున అడ్డగోలుగా సాగుతున్న ఇసుక ట్రాక్టర్ల రవాణాకు కళ్లెం వేయాలని, సామాన్య ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవంగా గోర్ బంజారాల తీజ్ వేడుకలు



**చెన్నారావుపేట జూలై 17 ప్రజావాణి** :చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటలో గోర్ బంజారాల అత్యంత పవిత్రమైన తీజ్ పండుగ వేడుకలు గిరిజన సంస్కృతీ సంప్రదాయాల నడుమ కనులపండువగా జరిగాయి. శ్రావణమాసంలో ప్రకృతిని, జీవకోటిని పూజిస్తూ జరుపుకునే ఈ మొలకల పండుగలో తండా యువతులు, మహిళలు సాంప్రదాయ కట్టుబొట్టుతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, జంతు జీవాలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ బుట్టలలో నవధాన్యాలు నాటి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తండా ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, బంజారాల ఆచారాల ప్రకారం నృత్యాలు చేస్తూ ఈ వేడుకలను ఘనంగా ముగించారు.

# పల్లె గ్రామంలో బడి పిల్లలకు విద్యా సామగ్రి పంపిణీ

● సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేత



**ఆర్మూర్ టౌన్, జులై 17 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలో శుక్రవారం ప్రొద్దుటూరి వెంకట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలకు చెందిన 28 మంది విద్యార్థులకు బట్టలు, స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్, వీడీసీ కోశాధికారి సాయంగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు తమ చేతుల మీదుగా బట్టలు, బ్యాగులు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీషా సంజీవ్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామంలోని చిన్నారులకు ప్రతి ఏడాది అవసరమైన సహాయాన్ని అందిస్తూ ప్రొద్దుటూరి వెంకట్ నారాయణరెడ్డి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తన తండ్రి దివంగత క్రీస్తు శేషులు రుక్మారెడ్డి జ్ఞాపకార్థం చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, వారి కుటుంబానికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రుక్మారెడ్డికి గ్రామంతో ఉన్న అనుబంధాన్ని ఆయన కుమారుడు వెంకట్ నారాయణరెడ్డి కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగారం, ఉపాధ్యాయుడు రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లక్కవత్రి రాంసన్, వీడీసీ సభ్యులు పట్వారి అశోక్, పూజారి శ్రీనివాస్, రాగం నరేష్, మంగలి శ్రవణ్, రుక్మారెడ్డి ఫంక్షన్ హాల్ సూపర్వైజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు పెద్దపెల్లి జిల్లాకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు రాక..

● మంథని లక్ష్మణ్ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు.
● అక్కపాక సంపత్ కుమార్ మాదిగ జేపిసీ జిల్లా అధ్యక్షులు.



**మన ప్రజావాణి మంథని ప్రతినిధి.** ఈరోజు పెద్ద పెల్లి కలెక్టరేట్కు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో దళితుల యొక్క వివిధ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నందున దీనికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తో పాటు ఇతర సభ్యులు వస్తున్నారని దళిత నాయకులు మంతని లక్ష్మణ్ అక్కపాక సంపత్ కుమార్లు తెలిపారు జిల్లాలోని అన్ని దళిత సంఘాల నాయకులు మరియు వివిధ అనేక విధాలుగా కుల వివక్షత గాని దళితుల భూ సమస్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఉద్యోగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కొరకై మనకున్న అనేక సమస్యల పరిష్కారానికై దళితులు అధిక సంఖ్యలో హాజరై సమస్యలు విన్నవించుకోవాలని మంతని దళిత నాయకులు తెలిపారు

# మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి కీ గుజరాత్ పర్యటనలో ప్రమాదం

● ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని హాస్పిటల్ వైద్యులు వెల్లడి



**మన సమగ్ర ప్రజావాణి :**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్, మాజీ ఎంఎల్ఏ సీతాదయాకర్ రెడ్డి గుజరాత్ పర్యటనలో భాగంగా గత శనివారం నాడు ద్వారక నందలి రుక్మిణి దేవాలయం సందర్శిస్తున్న సమయంలో కరెంటు పోవడంతో మెట్ల మీదనుండి తూలి కింద పడడంతో తీవ్ర గాయాలకు గురయ్యారు. ఆమె ముఖానికి, చేతి,కాలుకు తీవ్ర గాయాలవ్వడంతో విపరీతమైన రక్తస్రావం జరిగింది. వెంటనే ఉన్నతాధికారుల సహాయంతో ఇండిగో విమానయాన సంస్థ వారు ప్రత్యేక ఎర్పాట్లు చేసి హైదరాబాద్ కు తరలించారు. ఏఐజీ హాస్పిటల్ గచ్చిబౌలిలో ఏడు గంటల సుదీర్ఘంగా వివిధ ఆపరేషన్లు చేసి ఆమె యొక్క ఆరోగ్యాన్ని కుదుటపర్చారు. ప్రస్తుతం ఆమె ఏఐజీ ఆసుపత్రిలో కోలుకుంటున్నది. పరిస్థితి మెరుగైనట్లుగా డాక్టర్లు వెల్లడించారు

# తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి -- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 17**తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నల్లగొండ జిల్లా, అడవిదేవులపల్లి మండలం, ఉల్సాయిపాలెం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గారు మరియు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, భూముల రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రతి రైతు తన భూమికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయించుకొని ప్రభుత్వ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. రైతుల భూ హక్కులను పరిరక్షించడం, పారదర్శక భూ రికార్డుల నిర్వహణే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ , తహశీల్దార్ ఉల్సాయిపాలెం సర్పంచ్




మోతీలాల్ , మండల పార్టీ అధ్యక్షులు బాలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు



గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**పెనుగంచిప్రోలు జులై 17 మన ప్రజావాణి** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ఉదయభాను కృషితో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార పెనుగంచిప్రోలు మండలంలో ఉన్న కొన్ని గ్రామాల అర్హులకు సుమారుగా 5 లక్షల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పెనుగంచిప్రోలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు ఇవ్వడం జరిగింది రాష్ట్రంలోని నిరుపేదలకు అత్యవసర వైద్య, ఆర్థిక అవసరాల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా తోడ్పడుతుంది ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భరోసాగా నిలుస్తోంది ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ జిల్లా నాయకుడు నీటి సంఘం అధ్యక్షులు వై.ఎన్.ఆర్ మాస్టర్ ఈమని కిషోర్ లగడపాటి శంకర్ దొడ్ల వినయ్ లింగరాజు చారి నవీను సాయి అభి మధు శేఖర్ గోపి తదితరులు పాల్గొన్నారు

# నీట్‌లో సీటు సాధించిన రోళ్ళకంటి సాహితిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట జులై 17 మన ప్రజావాణి** మండలం, లో చిల్లకల్లు గ్రామానికి చెందిన రోళ్ళకంటి వరబాబు కుమార్తె రోళ్ళకంటి సాహితి ఇటీవల విడుదలైన నీట్ (NEET) ఫలితాల్లో 500 మార్కులు సాధించి మెడికల్ సీటు సాధించిన సందర్భంగా, జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సాహితిని ఘనంగా అభినందించి, ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసించారు. కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని సాహితి నిరూపించిందని పేర్కొన్నారు. వైద్య విద్యలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి సేవ చేసే గొప్ప వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# కొత్తపల్లి--హుస్నాబాద్ ఫోర్‌లైన్ పనులు వేగవంతం చేయాలి

- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- ముల్కనూరులో భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**చిగురుమామిడి, జులై 17 (మన ప్రజావాణి ):** కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ప్రతిపాదిత ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అభివృద్ధి పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్, ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్--1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న నిర్మాణ పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. రోడ్డు నిర్మాణం వల్ల నివాస గృహాలు, వ్యవసాయ భూములు లేదా



రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే ప్రాంతాలను గుర్తించి, అవసరమైతే ప్రత్యామ్నాయ బైపాస్ మార్గాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామసభలు నిర్వహించి, వారి సూచనల మేరకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. భూసర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రహదారి



నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అభివృద్ధి పనులతో పాటు ప్రజల ఇళ్లు, జీవన విధానం, రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, చిగురుమామిడి తహసీల్దార్ కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ ఆర్థిక సహాయం?



- రూ.6,600 అందజేత

**చెన్నారావుపేట జూలై 17 ప్రజావాణి :**చెన్నారావుపేట మండల కేంద్రంలోని కాలనీకి చెందిన గ్రామ మస్కురు కంజర్ల యాకమ్మ కుమారుడు కంజర్ల సాయిబాబు ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించారు. కాగా దీంతో తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న సాయిబాబు పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక యువత ముందుకు వచ్చింది. గ్రామంలోని హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ ఆధ్వర్యంలో సభ్యులు స్వచ్ఛందంగా రూ.6,600 వందల ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ నగదును శుక్రవారం గ్రామ పెద్ద బర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంకటి రమేష్, వార్డు సభ్యులు ఈసంపెల్లి ఐలయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ జెంగిలి రాజు, బొల్లెపెల్లి రాజశేఖర్, తాళ్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంతో వ్యక్తి ఆత్మహత్య

**చిలుకూరు జూలై 17: ( వుదయం ):** గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో కుటుంబ పోషణ భారమై మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలుకూరు మండలంలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భద్రం రాజు కొండలు (47) అను వ్యక్తి శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, కొద్ది సమయం తర్వాత ఘటనను కుటుంబ సభ్యులు చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు, మృతుడు భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు,



# రూరల్ ఎంప్లాయిమెంట్ అండ్ అగ్రికల్చర్ ఫార్మా డెవలప్మెంట్ ట్రస్ట్

**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్ :** రూరల్ ఎంప్లాయిమెంట్ అండ్ అగ్రికల్చర్ ఫార్మా డెవలప్మెంట్ ట్రస్ట్ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, స్వచ్ఛంద సేవా సంస్కృతి, యువశక్తి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో "టైం బ్యాంకింగ్" పైలెట్ ప్రాజెక్టులో భాగంగా "మన గ్రామం -- మన సేవ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండలంలోని బీర్కూర్, మల్లాపూర్, కిష్టాపూర్, చించోలి, దామరంచ, వీరాపూర్ గ్రామపంచాయతీల సర్పంచులకు టైం బ్యాంకింగ్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ప్రాజెక్టు వివరాలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. టైం బ్యాంకింగ్ ద్వారా ప్రతి వ్యక్తిలోని సమయం, ప్రతిభ, జ్ఞానం, నైపుణ్యం, సేవాభావాన్ని సమాజాభివృద్ధికి వినియోగించడమే ప్రధాన లక్ష్యం. నిరుద్యోగ యువత, మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై గ్రామాభివృద్ధికి సేవలందించాలని ట్రస్ట్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి అనుభవ ధృవీకరణ పత్రాలు, గ్రేడింగ్ విధానం అందించడంతో పాటు ప్రతిభ కనబరిచిన వారికి గ్రామ, మండల కోఆర్డినేటర్లుగా నాయకత్వ అవకాశాలు కల్పించబడతాయి. అలాగే నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్




నైపుణ్యాలు పెంపొందించి భవిష్యత్తు ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే అనుభవాన్ని అందిస్తుంది. గ్రామాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "మన గ్రామం -- మన సేవ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు మామిడి సాయిబాబా, ప్రధాన కార్యదర్శి కత్తి గోపి, ట్రస్ట్ సభ్యులు ఓం ప్రకాష్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. రూరల్ ఎంప్లాయిమెంట్ అండ్ అగ్రికల్చర్ ఫార్మా డెవలప్మెంట్ ట్రస్ట్



# సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.



**రాయపోల్,17జూలై(ప్రజావాణ)** సిద్దిపేట జిల్లారాయపోల్ మండలం రామారం గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపోల్ ఏఎస్సై దేవయ్య పాఠశాలలో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉసిగారి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్, లైన్‌మన్ భిక్షపతి, గ్రామ కార్యదర్శి బాలయ్య, కానిస్టేబుళ్లు ఉపేందర్, ప్రశాంత్ జిపివో కనకయ్య,అంగన్వాడి టీచర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు..

# స్టీల్ బ్యాంక్ సేవలకు ఏడాది పూర్తి..

- చిగురుమామిడిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**చిగురుమామిడి, జూలై 17:** చిగురుమామిడి మండల సమాఖ్య (ఎంఎస్) ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకొచ్చిన స్టీల్ బ్యాంక్ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో విశేష ఆదరణ పొందిందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు మహిళా సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. ఒక కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని,



అందుకే మహిళలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, వివాహాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా గ్రామ సమాఖ్యల స్టీల్ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలోని హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించిన "ప్లాస్టిక్ రహిత తెలంగాణ -- పరిశుభ్రమైన తెలంగాణ" లక్ష్య సాధనలో భాగంగా ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ సేవలను మరింత విస్తరించాలని వారు పిలుపునిచ్చారు. "ప్లాస్టిక్ వద్దు -- పర్యావరణమే ముద్దు", "ప్లాస్టిక్ వద్దు -- స్టీల్ వస్తువులే ముద్దు" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఉపసర్పంచ్ లక్ష్మీరాజు యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, బాలకృష్ణ చారి, టి-సెర్ప్ ఏపీఎం రజిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు గందే రజిత, కార్యదర్శి కోనేటి స్వప్న, సీసీలు, గ్రామ వీవోఏలు, స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అతిథులు అభినందించారు.

# అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు..

**రాయపోల్,17జూలై(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లారాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనార్దన్ మరియు అతని భార్య ఇరువురు హైదరాబాద్ లోని బోయినపల్లి నుంచి వారి కారు లో స్వగ్రామము అయినా వీరారెడ్డిపల్లి కి వెళ్తుండగా మార్గమధ్యంలో చిన్నమాసన్ పల్లి వద్ద కారు అదుపు తప్పి చెట్టు కు ఢీకొనగా డ్రైవరు అయినా జనార్దన్ గారికి స్వల్ప గాయాలు కావడం తో రాయపోల్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం గజ్వేల్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు..



## వనపర్తిజిల్లా కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి కి ఘనసన్మానం.... జిల్లా కుమ్మరి సంఘం నాయకులు....




**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా** :వనపర్తి జిల్లా నూతనంగా ఎనికైనా కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశురామును జిల్లా సంఘం నాయకులు ఘనంగా శాలువతో సన్మానించారు.వనపర్తి జిల్లా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు సహకారంతొ, కుమ్మరి సంఘం సంక్షేమం అభివృద్ధికొరకు తోడ్పడుతాని,ప్రధాన కార్యదర్శి పదవిగా భవిచకుండా, బాధ్యతగా భావించి, అందరిని ఐక్యతతో సమయపాలన పాటిస్తూ పనిచేస్తానని ప్రధాన కార్యధర్శి తెలిపారు.వనపర్తిలో కుమ్మరి కుల సంఘం భవన నిర్మాణానికి పాటుపడాల తెలంగాణ రాష్ట్రం లోని వనపర్తి జిల్లా ను ప్రథమంగా ఉంచాలని కుమ్మరి సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్ కే. రాము సూర్యవంశం విష్ణు, ఊరుకొండ ఆంజనేయులు సూర్యవంశం రాంబాబు, సూర్యవంశం భాను తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐటి లో సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం..




**మేడిపల్లి జూలై 17( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.చందన పాఠశాల ప్రథమ ర్యాంకర్‌గా నిలిచి, ప్రతిష్ఠాత్మకమైన ఐఐఐటి బాసరలో సీటు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.పాఠశాల ద్వితీయ ర్యాంకర్ ఆయేషా సిద్దిఖ్ కూడా మంచి ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు విద్యార్థుల పట్ల తనకున్న మక్కువతో, విద్య పట్ల ఉన్న అభిరుచితో స్వచ్ఛందంగా ప్రథమ ర్యాంకర్ ఎం. చందన,ద్వితీయ ర్యాంకర్ ఆయేషా సిద్దిఖ్‌లను ఘనంగా సన్మానించారు. వారికి నగదు బహుమతులు, పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల విజయాలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు శ్రీనివాసరావు చూపుతున్న చొరవను అభినం దించారు.విద్యార్థుల పట్ల, విద్య పట్ల ఆయనకు ఉన్న ప్రత్యేకమైన అభిరుచికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులందరూ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## లింగమయ్య కాలనీని ముంచెత్తుతున్న మురుగు నీరు.. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం




**అమీన్పూర్, జూలై 17 (ప్రజావాణి)**: అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని లింగమయ్య కాలనీలో రోడ్డుపై డ్రైనేజీ పొంగి పొర్లడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి మురుగు నీరు ఇళ్లలోకి చేరుతుండడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి చిన్నపిల్లలు, వృద్ధులు విషజ్వరాలు, ఇతర అంటువ్యాధుల బారిన పడుతున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపించారు.ఎన్నికల సమయంలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రస్తుతం కాలనీ వైపు కూడా చూడడం లేదని స్థానికులు మండిపడ్డారు. మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పుడల్లా "చూస్తాం, చేస్తాం" అనే సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని, ఇళ్లలోకి నీరు చేరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు.లింగమయ్య కాలనీలో మురుగు నీటి సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపించాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని కాలనీవాసులు అధికారులను కోరారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## బీరంగూడ గుట్టలో స్వామివారిని దర్శించుకున్న నూతన ఎస్‌హెచ్‌వోలు




**అమీన్పూర్, జూలై 17 (ప్రజావాణి)**:ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) ప్రవీణ్ రెడ్డి, రామచంద్రపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) లాలూ నాయక్ శుక్రవారం బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ నూతన ఎస్‌హెచ్‌వోలను ఆలయానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎస్‌హెచ్‌వోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని నూతన ఎస్‌హెచ్‌వోలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువ సంగ్రామ సదస్సుకు తరలిరండి..!

- **యువతకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మాజీ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి**



**మేడిపల్లి జూలై 17( మన ప్రజావాణి)** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంగ్రామ సదస్సు కు యువత భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మాజీ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఎన్నికల హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిం దన్నారు.యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ భృతి,ప్రతి ఏడాది భారీ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ క్యాలెండర్,ఖాళీ పోస్టుల భర్తీ,ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందడం లేదని, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉందన్నారు.రైతులకు ?2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా,మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గృహ జ్యోతి,బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ డిక్లరేషన్‌లలో ఇచ్చిన హామీలు, చిరు వ్యాపారులు,ఆటో డ్రైవర్లు,కార్మికుల సంక్షేమానికి ప్రకటిం చిన పథకాల అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.మహిళల నుంచి అన్నదాతల వరకు, విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్క వర్గానికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలు ప్రజా వ్యతిరేకంగా మారాయని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిం దన్నారు.జూలై 18న సరూర్‌నగర్‌లో జరిగే యువ సంగ్రామ సదస్సులో యువత భారీ ఎత్తున పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలని,ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపు నిచ్చారు.యువజన సభకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి ప్రయత్నాలను నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో ఎదుర్కొని సభను విజయవంతం చేయాలని పైళ్ల ప్రభాకర్ రెడ్డి కోరారు.

# బొమ్మనపల్లిలో స్టీల్ బ్యాంక్ వార్షికోత్సవ వేడుకలు

- **ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యమని కాంగ్రెస్ నాయకుల పిలుపు**



**బొమ్మనపల్లి, జులై 17:** రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో మహిళా సంఘాలకు అందజేసిన స్టీల్ బ్యాంక్ గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గత ఏడాది మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బొమ్మనపల్లి గ్రామ సమాఖ్యకు అందజేసిన స్టీల్ బ్యాంక్ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం గ్రామ సమాఖ్య సంఘం భవనంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి, వీవోఏ అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యాలతో ప్రారంభించిన స్టీల్ బ్యాంక్ కార్యక్రమం గ్రామాల్లో విశేష ఫలితాలు ఇస్తోందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో స్టీల్ పాత్రల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వీవోఏ అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

- **మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**




**మేడిపల్లి జూలై 17( మన ప్రజావాణి)** రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ వార్డుల్లో కొనసాగుతున్న సంక్షిప్త ఓటర్ సవరణ కార్యక్రమాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్ ఐఆర్ నిర్వహణ,ఎదురవుతున్న సమస్యలపై బీఎల్‌ఓలు, బీఆర్ఎస్ పార్టీ బిఎల్ఏ లతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ మాజీ అధ్యక్షుడు యాసారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్వతాపూర్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఎస్ ఐఆర్ ఎన్‌రోల్‌మెంట్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. వాలంటీర్లతో కలిసి దరఖాస్తు ఫారాలు పూరించే కార్యక్రమంలో పాల్గొని,ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఎస్ ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో డిక్లరేషన్ సమర్పించని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరిస్తూ,ప్రతి అర్హుడైన ఓటరు నిర్దేశిత గడువులోపు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్,కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, వివిధ డివిజన్‌ల మాజీ అధ్యక్షులు కోనేటి వెంకట్, మునికుంట్ల కిరణ్ గౌడ్, 3వ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి పింగళి జోగిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సతీష్,అమర్ పటేల్, లారెన్స్,సురేష్,కిషోర్, జోగిరెడ్డి,బి.మహేష్, రఘు,బి.శివ,లింగస్వామి, వై.ప్రభాకర్,రాజు, రాజీవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ ను , మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ను విజయ వంతం చేయండి

- **తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి**




**షాద్ నగర్ ప్రజా వాణి జులై 17:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన ఆదివారం రోజు న ఉదయం 9 గంటలకు జరిగే తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం చేయాలి అని తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి అన్నారు ఈ సందర్భంగా షాద్ నగర్ తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో ఆయన మాట్లాడారుతెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ ను , మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ను విజయ వంతం చేయండి చేయాలి అని వెంకట్ రాంరెడ్డి పిలుపునిచ్చారుఈ కార్యక్రమం కు అన్ని పార్టీల కు చెందిన తెలంగాణ ఉద్యమకారు లు, విద్య వంతులు, మేధావులు, తెలంగాణ వాదులు,విద్యార్థులు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ శ్రీనివాస్ రెడ్డి, నేతలు ఆర్ల యాదయ్య యాదవ్, రవి కుమార్ గౌడ్,గాదె సుధాకర్, మేకల వెంకటేష్,తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ కో కన్వీనర్ జాంగారి రవి , నేతలు కుడుముల మల్లేష్, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ నియోజవర్గంలో సర్ పై క్షేత్రస్థాయిలో పరిశీలించండి ప్రణవ్

- **నియోజకవర్గ స్థాయి కో-ఆర్డినేటర్లతో ముఖ్య సమావేశాన్ని నిర్వహించిన ప్రణవ్**
- **సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి**




**జమ్మికుంట జూలై 17 (ప్రజావాణి)** హుజురాబాద్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సర్ కో ఆర్డినేటర్ల ముఖ్య సమావేశంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బూత్ లో ఓట్ల సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని,ప్రతీ ఓటరు ముఖ్యం కాబట్టి బూత్ లెవెల్ ఏజెంట్లతో నిరంతరం మాట్లాడాలని కోరారు.క్రింది స్థాయిలో జరిగే సరళిని రాష్ట్ర పీసీసీ పరిశీలిస్తున్నారని,ఎన్నికల కమిషన్ పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కో ఆర్డినేటర్లను కోరారు.క్షేత్రస్థాయిలో సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి నియోజవర్గ స్థాయి ఇంచార్జ్ లకు,బిఎల్ఓ, సంబంధిత అధికారులకి సమాచారం అందించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గస్థాయిలో మొదటి స్థాయిలో ఉండేలా ప్రతి కార్యకర్త,బిఎల్ఏ,కో ఆర్డినేటర్లు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,జిల్లా ఉపాధ్యక్షుడు,సర్ నియోజవర్గ కో ఆర్డినేటర్ సదయ్య,అన్ని మండలాల,పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# శివ చరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి తక్షణమే బహిష్కరించాలి

- కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని
- కలిసి మెమోరండం సమర్పించిన బేరి రామచందర్ యాదవ్
- ఈశ్వరమ్మ యాదవ్ కు క్షమాపణ చెప్పాలి
- బేరి రామచందర్ యాదవ్ డిమాండ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణా రాష్ట్ర యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి దేవస్థాన బోర్డు మెంబెర్ గా బీసీ వర్గం నుండి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ కీ ఒక చిన్న పదవి వచ్చిన కారణంగా అగ్ర వర్ణాలకు చెందిన నాయకులు అక్కసు తట్టుకోలేక ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈ వ్యాఖ్యలను వెంటనే ఖండించి శివచరణ్ రెడ్డి పార్టీ నుండి బహిష్కరించాలని ఈశ్వరమ్మ యాదవ్ కు క్షమాపణ చెప్పాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర యాదవుల ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా దుర్భషాలాడుతూ మాట్లాడిన ఆయన తీరుకు నిరసన తెలుపుతూ బేరి రామచందర్ యాదవ్ మిత్రబృందం కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం సమర్పించారు. బేరి తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, బీసీ ఫెడరేషన్ ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ , పులి రాజేందర్ నోముల ప్రవీణ్ కుమార్ , బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, ఉప్పల్ అధ్యక్షులు ఎం.వి.ఎస్ నాయక్ అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ , బీ హెచ్ ఈ ఎల్ కీర్తి కుమార్ , బిసి కుల సంఘాల ఐక్యవేదిక యువజన అధ్యక్షులు కొంటు సుమన్ సిద్ధార్థ ముదిరాజ్ శీను పటేల్ అనేకమంది బీసీ నాయకులు కార్యకర్తలు దీని పై తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని, ఈ సంఘటనను ఖండించాలని, శివచరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించి, తక్షణమే బహిరంగ క్షేమాపణ చెప్పాల్సిందే అన్నారు. లేకపోతే తెలంగాణా రాష్ట్ర యాదవుల ఆగ్రహానికి గురి కావాల్సిందే అని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. మల్కాజ్ గిరి కాంటెస్ట్ ఎమ్మెల్యే మండలి రాధాకృష్ణ యాదవ్, రాయదుర్గం యాదవ సంఘం యూత్ ప్రెసిడెంట్ నాగపురి అశోక్ యాదవ్, వంగూరి సందీప్ యాదవ్, గౌడ సంఘం రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సాయిలు, పద్మశాలి రమేష్,రజక సంఘం కిషోర్, జాతీయ భవన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, తదితర యాదవ్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ లో ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ త్వరితంగా పూర్తి చేయండి

- ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫామ్ తిరిగి బీఎల్వో లకు ఇవ్వండి
- ఆర్డీవో సరిత
- నియోజకవర్గంలో 100శాతం ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ పూర్తి చేసిన బీఎల్వోలకు బహుమతులు అందజేసిన ఆర్డీవో



**షాద్ నగర్ ప్రజా వాణి జులై 17:**SIR కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీలో ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ త్వరితంగా పూర్తి చేయాలని బీఎల్ఓలు, సూపర్వైజర్లకు ఆర్డీవో సరిత సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ బాలవర్ధన్ తో కలిసి బీఎల్వో లు, సూపర్వైజర్లకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మున్సిపాలిటీలో ఎన్యుమరేషన్ ఫామ్ ల పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫామ్ తిరిగి బిఎల్వోలకు ఇవ్వాలని, ఓటర్లు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫామ్ లను వెంటనే డిజిటైజేషన్ చేయాలన్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలో కేవలం 48 శాతం మాత్రమే ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ చేశారని,డిజిటైజేషన్ ను వేగవంతం చేయాలన్నారు. 75శాతం ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 100శాతం ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ పూర్తి చేసిన బీఎల్వోలను అభినందించి బహుమతులను అందజేశారు. ప్రతి బీఎల్ఓ సూపర్వైజర్ 100% ఎన్యుమరేషన్ డిజిటైజేషన్ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఎల్వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణాలకు స్థల పరిశీలన చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై 17.**జిల్లాలోని నూతన మండలాలలో తహసిల్దార్ కార్యాలయానికి, సబ్ రిజిస్టర్ కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి స్థలం సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి గూగుల్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. నూతన మండలాలైన హవేలీ ఘనపూర్ ,నిజాంపేట, చిలిపిచేడు మండలాలకు తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూసేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు .మెదక్ ,నర్సాపూర్, రామాయంపేట డివిజన్ పరిధిలో రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థల సేకరణను వేగవంతం చేసి , స్థల సేకరణ సంబంధిత ఫైళ్లను ఉన్నతాధికారులకు నివేదించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఆర్డీవోలు, రమాదేవి, రామకృష్ణ బవయ్య,తహసిల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ కు ఘన సన్మానం

- ప్రముఖ వ్యాపారవేత ఎలిమి రాజేంద్రప్రసాద్ సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు





**జమ్మికుంట జూలై 17 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్డు లో గల ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జమ్మికుంట శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్ ను శుక్రవారం రోజున జమ్మికుంట ప్రముఖ వ్యాపారవేత ఎలిమి రాజేంద్రప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్,జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్గా సంజీవ్ కుమార్ రెండు సంవత్సరాలు ఉత్తమ సేవలు అందించి వరంగల్ కు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత ఎలిమి రాజేంద్రప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ లు మాట్లాడుతూ మేనేజర్ సంజీవ్ కుమార్ చేసిన సేవలను కొనియాడారు జమ్మికుంట బ్రాంచ్ ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు నిరుద్యోగ యువతకు మరింతగా రుణ సదుపాయం అందించాలని కోరారు గత రెండు సంవత్సరాలుగా జమ్మికుంట బ్రాంచ్ లో మేనేజర్ గా పని చేస్తూ సోదరులకు సేవలు అందించి ప్రజల మన్నలను పొందిన సంజీవ్ కుమార్ ను అభినందించారు ఈ సందర్భంగా వరంగల్ కు బదిలీ అయిన జమ్మికుంట బ్రాంచి మేనేజర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో రెండు సంవత్సరాలుగా జమ్మికుంట బ్రాంచ్ లో పనిచేసే అవకాశం లభించిందని స్థానిక ప్రజలతో ఏర్పడిన అనుబంధం పరిచయాలు బ్యాంక్ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు ఉద్యోగాన్ని తను దైవంగా భావించి విధులు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు ఈ ప్రాంతం నుండి బదిలీ కావడం బాధగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జమ్మికుంట బ్రాంచ్ సర్వీస్ మేనేజర్ రాజశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, క్యాషియర్స్ హేమ భారతి, హేన మహమ్మద్, ఎస్బిఐ లైఫ్ పింగిలి సురేష్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం





**వత్సవాయి జులై 17 మన ప్రజావాణి:**సైబర్ నేరాల పై.. అవగాహనా కార్యక్రమాన్ని వత్సవాయి మండలంలోని గంగవల్లి పోచవరం గ్రామాలలో ఏసీపీ గారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది సైబర్ నేరాలకు గురి అవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉద్యోగం ఇస్తామంటూ ముందుగా డబ్బులు అడుగుతున్నారా..? అది పక్కా మోసం అసలైన కంపెనీలు ఎప్పుడు డబ్బులు అడగవు ఇంట్లో కూర్చుని రోజుకు వేలలో సంపాదించవచ్చు...! పార్ట్ టైం జాబ్ ఆఫర్లు నమ్మి మోసపోకండి... మీ క్రెడిట్ కార్డు పరిమితి పెంచుతాము అని వచ్చే లింకులు క్లిక్ చేయకండి మీ క్రెడిట్ కార్డు వివరాలు సైబర్ మోసగాళ్ల చేతిలో పెట్టి మీ ఖాతా ని ఖాళీ చేసుకోకండి ఇన్ స్టంట్ లోను కోసం ప్రాసెసింగ్ ఫీజు కట్టమంటే అది పచ్చి మోసం లింకు క్లిక్ చేశారో డబ్బు గోవిందా...! డేటా గోవిందా...! పరువు గోవిందా...! కొరియర్ అడ్రస్ అప్డేట్ కోసం వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయకండి మీ బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుంది. తక్కువ ధర...! అడ్వాన్స్ పేమెంట్...? జాగ్రత్త...!!!. వీడియో కాల్ లో సీబిఐ, పోలీస్ పేరట అరెస్ట్ బెదిరింపు వస్తే...? జాగ్రత్త...!!! ఇలాంటి సంఘటనలు సంభవిస్తే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయండి అని ఎస్సై ఉమామహేశ్వరరావు మరియుసిబ్బంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది

# సీతారాంపురం గ్రామస్తులకు ఇండ్ల పట్టా కాగితాలు 120 గజాలు పంపిణీ కార్యక్రమం

- భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం
- ఆందోళన వ్యకం చేసినా రైతులు
- పోలీస్ సహాయంతో ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన రైతులకు పోలీస్, ఆర్డీవో ఎమ్మార్వో
- సహాయంతో రైతులకు పట్టా కాగితాలు ఇచ్చారు..













**షాబాద్//జూలై 17( మన ప్రజావాణి )**షాబాద్ మండల పరిధిలోని పోతుగల్, మల్లారెడ్డిగూడెం, పోలారం, లక్ష్మారావు గూడెం, సీతారాంపూర్ గ్రామాలలో కంపెనీల కోసం భూములను కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలను కేటాయించడానికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భూనిర్వాసితులకు ఇండ్ల స్థలాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఆర్డిఓ పార్థసారథి, స్థానిక తహశీల్దార్ ఎండి అన్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూనిర్వసితులకు అందే సహాయం తప్పకుండా అందిస్తామని చెప్పారు.భూమికి సంబంధించిన పరిహారం తో పాటు,బోరు మోటార్లు,ఇతర నిర్మాణాలకు సంబంధించిన పరిహారాన్ని కూడా ఇప్పటికే చెల్లించినట్లు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న నిర్మాణాల విలువను సంబంధిత శాఖ లో అంచనా వేసి నివేదికలు అందించిన వెంటనే చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. రైతులతో,గ్రామాల సర్పంచులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని,అందరికి ఆమోద యోగ్యమైనటువంటి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు కేటాయించే 121 గజాల ప్లాట్ల విషయంలో తగిన నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కేటాయింపులు చేపడతామని వివరించారు. లాటరీ ద్వారా హెచ్ఎండిఏ ప్లాట్ లను లబ్ధి దారులకు పంపిణీ చేయాలని నిర్ణయించగా గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే మండల తహశీల్దార్ కి వినతి పత్రం ద్వారా తెలపాలని ఆర్ డి ఓ పార్థసింహా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తమకు అన్యాయం జరిగిందని, తమకు న్యాయం జరిగే వరకు, లేఔట్ పూర్తిగా అభివృద్ధి చేస్తేనే పత్రాలు తీసుకుంటామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బోరు మోటార్ డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు .అనంతరం అక్కడి నుంచి షాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో పారదర్శకంగా ప్లాట్ పత్రాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవి కుమార్, ఐదు గ్రామాల సర్పంచ్ లు పావని చెన్నయ్య, పామెన నర్సింలు, సబితా గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు...





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై 17 :**మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో TGTWURJC (G) బాలికల కళాశాల మెదక్ పట్టణంలో పిల్లి కొట్టాల్ లొ రూ. 4 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన ( పనులు)" హాస్టల్ భవనం " పై నీటి ట్యాంక్" సిసి రోడ్లు" యాడ్ లైటింగ్ శంకుస్థాపన చేశారు ఉన్న జర్నలిస్ట్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, నిర్మాణ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులను నిర్దేశిత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, కాలనీలో మిగిలిన అభివృద్ధి పనులను కూడా దశల వారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ "కానుగు రాధిక భూపతి రాజ్ " వైస్ చైర్మన్ "దొంతి నరేష్ గౌడ్" కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు" మందుగుల గంగాధర్" కౌన్సిలర్స్, నాయకులు, తదితరులు పాల్గొన్నారూ

# వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త

## ఈ సూచనలు పాటిస్తే సురక్షితంగా ఉండవచ్చు



వర్షాకాలం పిల్లలకు ఎంతో ఇష్టమైన సీజన్ అయినప్పటికీ, ఇదే సమయంలో అనేక అంటువ్యాధుల ముప్పు కూడా పెరుగుతుంది. అధిక తేమ, నిల్వ నీరు, కలుషిత ఆహారం, కలుషిత తాగునీరు, ఎక్కువసేపు ఇంట్లో గడపడం వంటి కారణాల వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగస్‌లు, దోమలు వేగంగా వ్యాపిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, డయేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, కళ్ల కలక (కంజంక్టివైటిస్), చర్మ వ్యాధులతో బాధపడే చిన్నారుల సంఖ్య వర్షాకాలంలో పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వారు ఇలాంటి ఇన్‌ఫెక్షన్లకు త్వరగా గురవుతుంటారు. పాఠశాలలు, డే కేర్ కేంద్రాలు, ఆట వస్తువులు, బహిరంగ ప్రదేశాల ద్వారా సూక్ష్మక్రిములు సులభంగా వ్యాపిస్తాయి. అందువల్ల వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, వయస్సుకు తగిన టీకాలు వేయించుకోవడం ద్వారా చాలా వరకు వర్షాకాల వ్యాధులను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**తేమ, నీరు నిల్వ లేకుండా చూడాలి..**

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉండటంతో వైరస్‌లు, బ్యాక్టీరియా ఎక్కువసేపు జీవించే అవకాశం ఉంటుంది. కుండీలు, టైర్లు, బకెట్లు, నిర్మాణ ప్రదేశాలు వంటి చోట్ల నిలిచిపోయే నీటిలో దోమలు వేగంగా పెరిగి డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కావడంతో డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్, హెపటైటిస్-ఎ వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. తడి దుస్తులు, తడి చెప్పులు ఎక్కువసేపు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా అధికమవుతుంది. వర్షాకాలంలో పిల్లల్లో ఎక్కువగా కనిపించే వ్యాధుల్లో జలుబు, ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్లు ప్రధానమైనవి. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం లేదా నీటి వల్ల డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్, హెపటైటిస్-ఎ వచ్చే ప్రమాదం ఉంటుంది. చిన్నారుల్లో డీహైడ్రేషన్ త్వరగా వచ్చే అవకాశం ఉండటంతో వెంటనే ద్రవాలు ఇవ్వడం అవసరం.

**దోమల నుంచి రక్షణ..**

డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు కూడా ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. అధిక జ్వరం, తీవ్రమైన ఒళ్లునొప్పులు, తలనొప్పి, చర్మంపై దద్దుర్లు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు డెంగ్యూ తీవ్రరూపం దాల్చి ఆసుపత్రిలో చికిత్స అవసరమవుతుంది. తడి దుస్తులు, తడి చెప్పులు ఎక్కువసేపు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, అథ్లెట్స్ ఫుట్, చర్మ దద్దుర్లు, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే పాఠశాలలకు వెళ్లే పిల్లల్లో కంజంక్టివైటిస్ కూడా సులభంగా వ్యాపిస్తుంది. వర్షాకాలంలో పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు తరచూ చేతులను సబ్బుతో కడుక్కునే అలవాటు చేయాలి. ముఖ్యంగా భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బయట ఆడుకుని వచ్చిన తర్వాత, దగ్గిన లేదా తుమ్మిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా డయేరియా, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**తాగునీటి విషయంలో..**

పిల్లలకు ఎల్లప్పుడూ మరిగించి చల్లార్చిన లేదా ఫిల్టర్ చేసిన తాగునీరు మాత్రమే ఇవ్వాలి. నీటిని నిల్వ చేసే పాత్రలు శుభ్రంగా, మూతపెట్టి ఉంచాలి. డయేరియా వచ్చినప్పుడు డీహైడ్రేషన్ రాకుండా వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలి. వర్షాకాలంలో బయట లభించే ఆహారం, మూతలేని వీధి ఆహారం, ముందుగా కోసి ఉంచిన పండ్లు, ఎక్కువసేపు నిల్వ చేసిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వకపోవడం మంచిది. ఇంట్లో తాజాగా వండిన ఆహారం, బాగా కడిగిన పండ్లు, కూరగాయలే సురక్షితమైన ఎంపిక. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రతి వారం కూలర్లు, బకెట్లు, పూల కుండీలు, టైర్లు, టెర్రస్‌లను శుభ్రం చేయాలి. పిల్లలకు పూర్తి చేతుల దుస్తులు వేయించడం, దోమతెరలు లేదా పిల్లలకు అనువైన దోమల నివారణ లోషన్లు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చు. వర్షంలో తడిసిన వెంటనే పిల్లల దుస్తులు, చెప్పులు మార్చాలి. ముఖ్యంగా కాళ్ల వేళ్ల మధ్య భాగాన్ని పూర్తిగా తుడిచి పొడిగా ఉంచాలి. వర్షపు నీరు లేదా వరద నీటిలో చెప్పులు లేకుండా నడవకుండా జాగ్రత్త పడాలి.

**అన్ని టీకాలు తప్పనిసరి..**

పిల్లలకు వయస్సుకు అనుగుణంగా అన్ని టీకాలు తప్పనిసరిగా వేయించాలి. అవసరమైతే వైద్యుల సూచన మేరకు సీజనల్ ఫ్లూ వ్యాక్సిన్ కూడా వేయించుకోవచ్చు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపర్చేందుకు ఉసిరి, జామ, నారింజ వంటి విటమిన్-సి అధికంగా ఉండే పండ్లు, గుడ్లు, పప్పులు, పాలు, తక్కువ కొవ్వు ఉన్న మాంసాహారం, ఆకుకూరలు, నట్స్, విత్తనాలు, తగినంత నీరు ఆహారంలో భాగం చేయాలి. శిశువులకు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిపాలల్లో ఉండే యాంటీబాడీలు చిన్నారులను అనేక ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పిల్లలకు 48 నుంచి 72 గంటలకు మించి జ్వరం కొనసాగినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర వాంతులు, తీవ్రమైన డయేరియా లేదా మలంలో రక్తం, మూత్రం తగ్గిపోవడం, డీహైడ్రేషన్ లక్షణాలు, అధిక నిద్రమత్తు, అయోమయం, జ్వరంతో పాటు దద్దుర్లు, చిగుళ్లు లేదా ముక్కు నుంచి రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ముందే చికిత్సను ప్రారంభిస్తే..**

ముఖ్యంగా డెంగ్యూ వంటి వ్యాధుల్లో ముందస్తుగా చికిత్స ప్రారంభిస్తే తీవ్రమైన సమస్యలను నివారించే అవకాశం ఉంటుంది. వర్షాకాలంలో కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించడం ద్వారా పిల్లలను చాలా వరకు వైరల్, దోమల ద్వారా వ్యాపించే, నీటి ద్వారా సంక్రమించే, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించవచ్చు. పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, సమతుల ఆహారం, అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి అలవాట్లను కుటుంబంలో భాగం చేస్తే పిల్లలు ఆరోగ్యంగా, సురక్షితంగా వర్షాకాలాన్ని ఆస్వాదించగలుగుతారు.

# జీఎల్‌పీ-1 ఔషధాలకు ఆదరణ తగ్గుతుందా

## నిపుణులు ఏం చెబుతున్నారు




స్థూలకాయం చికిత్సలో ఉపయోగించే జీఎల్‌పీ-1 ఔషధాల జెనరిక్ వెర్షన్లు భారత్‌లో తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చినప్పటికీ, రోగులు చికిత్సను దీర్ఘకాలం కొనసాగించడంలో వెనుకబడుతున్నారని తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. మందుల ధరలు తగ్గడం వల్ల అందుబాటు పెరిగినా, చికిత్సను మధ్యలోనే ఆపివేయడం ప్రధాన సవాలుగా మారిందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో సెమాగ్లుటైడ్ జెనరిక్ ఔషధాలు భారత మార్కెట్‌లోకి వచ్చిన తర్వాత బరువు తగ్గించే చికిత్సలో పెద్ద మార్పు వస్తుందని భావించారు. నెలకు వేల రూపాయలు ఖర్చయ్యే బ్రాండెడ్ మందులతో పోలిస్తే, జెనరిక్ మందులు సుమారు రూ.1వేయి నుంచి రూ.2,500 మధ్య లభించడం వల్ల మరింత మంది రోగులకు చికిత్స అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రారంభంలో కనిపించిన డిమాండ్ తర్వాత విక్రయాల వేగం తగ్గినట్లు సమాచారం.

**అమ్మకాల అంచనాల్లో తగ్గుదల..**

తాజా మార్కెట్ అంచనాల ప్రకారం పలు ఔషధ తయారీ సంస్థలు జీఎల్‌పీ-1 జెనరిక్ మందుల అమ్మకాల అంచనాలను 25 నుంచి 30 శాతం వరకు తగ్గించాయి. దీనికి ప్రధాన కారణం కొత్త రోగులు లేకపోవడం కాదు. చికిత్స ప్రారంభించినవారిలో చాలామంది మందులు ఆలస్యంగా ప్రారంభించడం, కొద్ది రోజుల్లోనే ఆపేయడం లేదా అవసరమైన కాలం వరకు కొనసాగించకపోవడమేనని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం స్థూలకాయం తాత్కాలిక సమస్య కాదు. ఇది దీర్ఘకాలం కొనసాగే వ్యాధి. రక్తపోటు లేదా మధుమేహం మాదిరిగానే దీన్ని కూడా నిరంతర చికిత్సతో నియంత్రించాల్సి ఉంటుంది. జీఎల్‌పీ-1 ఔషధాలు ఆకలిని తగ్గించడం, కడుపు ఖాళీ అయ్యే ప్రక్రియను నెమ్మదించడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడతాయి. అయితే ఈ ప్రయోజనాలు మందులు వాడుతున్నంత కాలమే కొనసాగుతాయి.

**మందులను నిలిపివేస్తే సమస్య మొదటికి..**

ప్రముఖ స్టెప్-1 అధ్యయనం ప్రకారం, సెమాగ్లుటైడ్ చికిత్స నిలిపివేసిన ఏడాది లోపే రోగులు తగ్గిన బరువులో దాదాపు మూడింట రెండు వంతులు తిరిగి పెరిగినట్లు గుర్తించారు. అలాగే గుండె ఆరోగ్యం, జీవక్రియకు సంబంధించిన అనేక ప్రయోజనాలు కూడా తగ్గిపోయినట్లు అధ్యయనం వెల్లడించింది. అందువల్ల చాలా మందికి దీర్ఘకాల చికిత్స అవసరమయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ప్రధాన సమస్య మందుల ధర కాదని, చికిత్సను నిరంతరం కొనసాగించడమేనని నిపుణులు పేర్కొంటున్నారు. వారానికి ఒకసారి స్వయంగా ఇంజెక్షన్ తీసుకోవాల్సి రావడం, వికారం, వాంతులు వంటి జీర్ణకోశ దుష్ప్రభావాలు, తక్కువ సమయంలోనే ఎక్కువ బరువు తగ్గాలనే అవాస్తవ అంచనాలు, దీర్ఘకాలం మందులు వాడాల్సి రావడం, ధరలు తగ్గినా కొందరికి ఇంకా ఖరీదుగానే అనిపించడం, స్థూలకాయం చికిత్సలో అనుభవం ఉన్న వైద్యులు పరిమితంగా ఉండటం వంటి కారణాలు రోగులు చికిత్సను మధ్యలోనే ఆపడానికి దారి తీస్తున్నాయి.

**కొద్ది రోజులే వాడేవి కావు..**

జీఎల్‌పీ-1 మందులు యాంటీబయాటిక్స్‌లా కొద్దిరోజులు మాత్రమే వాడే మందులు కావు. చాలా మందికి వారానికి ఒకసారి ఇంజెక్షన్‌ను నిరవధికంగా తీసుకోవాలనే ఆలోచనే భయాన్ని కలిగిస్తుంది. మొదటి కొన్ని నెలల తర్వాత బరువు తగ్గడం నెమ్మదించడం కూడా రోగుల్లో నిరుత్సాహానికి కారణమవుతోంది. అయితే బరువు తగ్గడం స్థిరపడినప్పటికీ, ఈ మందులు శరీర జీవక్రియపై ఇతర ప్రయోజనాలను అందిస్తూనే ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు. భారత్‌లో స్థూలకాయం చికిత్సపై ఇప్పటికీ అపోహలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక బరువును కేవలం ఆహార నియంత్రణ, వ్యాయామం, ఆత్మనిగ్రహంతోనే తగ్గించాలనే భావన చాలామందిలో ఉంది. దీంతో ఔషధ చికిత్స అవసరాన్ని కొందరు అంగీకరించడానికి ఇష్టపడటం లేదు. భారత వైద్యులు కూడా ఈ ఔషధాలను జాగ్రత్తగా సూచిస్తున్నారని నిపుణులు అంటున్నారు. జీఎల్‌పీ-1 మందులు వైద్యుల సూచనతో మాత్రమే వాడాల్సిన ప్రిస్క్రిప్షన్ ఔషధాలు. వీటికి కొన్ని దుష్ప్రభావాలు ఉండటంతో పాటు అందరికీ సరిపోవు. ప్రధానంగా స్థూలకాయం లేదా అధిక బరువుతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికే వీటిని సూచిస్తారు. కేవలం అందంగా కనిపించడానికి బరువు తగ్గాలనే ఉద్దేశంతో ఈ మందులు వాడకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం..**

ఔషధాలతో పాటు సమతుల ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, జీవనశైలిలో మార్పులు, ప్రవర్తనా మార్పులపై కౌన్సెలింగ్ కూడా తప్పనిసరిగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇవన్నీ కలిపి పాటించినప్పుడే దీర్ఘకాలిక ఫలితాలు మెరుగ్గా ఉంటాయని చెబుతున్నారు. భవిష్యత్తులో ట్యాబ్లెట్ల రూపంలో లభించే జీఎల్‌పీ-1 ఔషధాలు పరిస్థితిని మార్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇంజెక్షన్ల కంటే ట్యాబ్లెట్లను ఎక్కువ మంది రోగులు సులభంగా స్వీకరించే అవకాశం ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం మధుమేహ చికిత్స కోసం నోటి ద్వారా తీసుకునే సెమాగ్లుటైడ్ అందుబాటులో ఉండగా, స్థూలకాయం చికిత్స కోసం కొత్త తరహా ట్యాబ్లెట్ల అభివృద్ధిపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. జీఎల్‌పీ-1 ఔషధాలు కేవలం బరువు తగ్గించడానికే కాకుండా గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించడం, రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచడం, ఫ్యాటీ లివర్ వంటి స్థూలకాయంతో సంబంధం ఉన్న ఇతర సమస్యలను కూడా తగ్గించడంలో సహాయపడుతున్నాయని తాజా క్లినికల్ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో జీఎల్‌పీ-1 జెనరిక్ మందుల విక్రయాలు అంచనాల మేరకు పెరగకపోవడం వెనుక అసలు కారణం రోగుల కొరత కాదని, చికిత్సను నిరంతరం కొనసాగించేలా వారిని ప్రోత్సహించడం పెద్ద సవాలుగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ధరలు తగ్గడం వల్ల అందుబాటు పెరిగినా, ఇంజెక్షన్లపై భయం, దుష్ప్రభావాలు, అవాస్తవ అంచనాలు, దీర్ఘకాల చికిత్స అవసరం వంటి అంశాలను అధిగమించినప్పుడే ఈ చికిత్స పూర్తి ప్రయోజనం అందిస్తుందని వారు సూచిస్తున్నారు.

# పురుషుల ఆరోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతున్న వ్యాధులు

## ఇవే జాగ్రత్తలు పాటించాల్సిందేనంటున్న వైద్యులు



దేశంలో పురుషుల ఆరోగ్యానికి అతిపెద్ద ముప్పుగా గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులు కారణమవున్నాయి. మారుతున్న జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పొగాకు వినియోగం, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల ఈ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా వీటిని చాలావ రకు నివారించవచ్చని సూచిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న మరణాల్లో సుమారు 74 శాతం అంటువ్యాధులు కాని వ్యాధుల కారణంగానే సంభవిస్తున్నాయి. వీటిలో గుండె సంబంధిత వ్యాధులే అత్య ధికంగా ప్రాణాలు తీస్తున్నాయి. దేశంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గుండె జబ్బులతోపాటు మధుమేహం, నివారించగలి గే అనేక రకాల క్యాన్సర్ కేసులు ఆందోళ నకరంగా పెరుగుతున్నాయి

**మరణాలకు ప్రధాన కారణాలు ఇవే..**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం వంశపారంపర్య కారణాలు కొంతవరకు ప్రభావం చూపినా ధూమపానం, ఊబ కాయం, అనారోగ్యకరమైన ఆహారం, అధిక మద్యం సేవించడం, వ్యాయామం చేయక పోవడం వంటి ప్రధాన ప్రమాద కారకాలను నియంత్రించడం ద్వారా వ్యాధి ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. దేశంలో పురు షుల మరణాలకు ప్రధాన కారణంగా గుండె సంబంధిత వ్యాధులు నిలుస్తున్నాయి. రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరగడం, ఊబకాయం, ధూమపానం, శారీరక శ్రమ లేకపోవడం, దీర్ఘకాలిక ఒత్తిడి వంటి అంశాలు గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. ఛాతిలో నొప్పి, ఊపిరి ఆడకపోవడం, అసాధారణ అలసట, తల తిరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి ప్రారంభ లక్షణాలను చాలామంది నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి.

**తరచూ పరీక్షలు అవసరం..**

గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించాలంటే క్రమం తప్పకుండా రక్తపోటు, కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, వారానికి కనీసం 150 నిమిషాల పాటు మోస్తరు స్థాయి వ్యాయామం చేయడం, పొగాకు ఉత్పత్తులను పూర్తిగా మానేయడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక మధుమేహ రోగులు ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ డయాబెటిస్ అట్లాస్ 2025 ప్రకారం దేశంలో 10 కోట్లకు పైగా పెద్దలు మధుమేహంతో జీవిస్తున్నారు. మరోవైపు లక్షలాది మంది ప్రీ-డయాబెటిస్ దశలో ఉండటం వల్ల భవిష్యత్తులో వారికి మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రాసెస్డ్ ఫుడ్స్ అధికంగా తినడం, శారీరక శ్రమ లేకపోవడం, వంశపారంపర్య కారణాలు మధుమేహం పెరగడానికి ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. నియంత్రణలో లేని మధుమేహం గుండె జబ్బులు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధులు, కంటి చూపు కోల్పోవడం, నరాలు దెబ్బతినడం, పాదాల్లో పుండ్లు వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.

# పెసర బెల్లం కుడుములు



**కావలసిన పదార్థాలు**

పెసర్లు ఒక కప్పు, బియ్యపు పిండి: ఒక కప్పు, బెల్లం ఒక కప్పు, పచ్చికొబ్బరి తురుము అరకప్పు, యాలకుల పొడి అర టీస్పూన్, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు చిటికెడు.

**తయారీ విధానం**

పెసర్లను దోరగా వేయించుకోవాలి. కుక్కర్‌లో మూడున్నర కప్పుల నీళ్లుపోసి నాలుగు విజిల్స్ వచ్చేవరకు వాటిని ఉడికించుకోవాలి. ప్రెషర్ తీసిన తర్వాత సన్నని మంటపై పెట్టి కొబ్బరి తురుము, బెల్లం తురుము, ఒక టేబుల్ స్పూన్ నెయ్యి, యాలకుల పొడి వేసి పప్పు గుత్తితో మెత్తగా మెదిపి దగ్గరపడ్డాక దించి చల్లార్చాలి. ఒక గిన్నెలో బియ్యపు పిండి, ఉప్పు వేసి తగినన్ని నీళ్లుపోసి జారుగా కలిపి స్టవ్‌మీద పెట్టి ముద్ద అయ్యేవరకూ కలుపుతూ ఉడికించాలి. పిండి మిశ్రమాన్ని ముద్దలా బాగా కలిపి కొద్దికొద్దిగా తీసుకుని చిన్నపాటి పూరీల్లా ఒత్తి, మధ్యలో పెసర మిశ్రమం పెట్టి కజ్జికాయల్లా మడవాలి.

వాటిని ఆవిరిపాత్రలో పావుగంటపాటు ఉడికించుకుంటే వేడివేడి పెసర బెల్లం కుడుములు సిద్ధం.

# పిల్లల మెదడు అభివృద్ధికి దోహదపడే బ్లూబెర్రీలు

## రోజూ ఇస్తే ఎన్నో ఉపయోగాలు

బ్లూబెర్రీలు ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో ఒకటిగా ఇప్పటికే గుర్తింపు పొందాయి. తాజాగా వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం, ఈ పండ్లలో ఉండే సహజ సమ్మేళనాలు పిల్లల్లో మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణకు తోడ్పడే అవకాశం ఉందని పరిశోధకులు గుర్తించారు. అయితే ఈ ప్రయోజనాలను పూర్తిగా నిర్ధారించేందుకు మరిన్ని దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు. బాల్యం అంటే మెదడు వేగంగా అభివృద్ధి చెందే కీలక దశ. ఈ సమయంలో నేర్చుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భావోద్వేగాలు, సామాజిక ప్రవర్తన వంటి అంశాలు రూపుదిద్దుకుంటాయి. ప్రస్తుతం పిల్లల్లో ఆందోళన, నిరాశ, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఆహారం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచే మార్గాలపై శాస్త్రవేత్తలు దృష్టి సారిస్తున్నారు.

**మెదడు కణాలకు రక్షణ..**

బ్లూబెర్రీల్లో ఆంథోసయనిన్స్, ఫ్లావోనాల్స్, ఫీనాలిక్ యాసిడ్స్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉండటంతో మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ఆంథోసయనిన్స్ రక్త-మెదడు అవరోధాన్ని దాటి నేరుగా మెదడుపై ప్రభావం చూపగలవని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి మెదడు కణాల మధ్య సమాచార మార్పిడిని మెరుగుపరచి జ్ఞాపకశక్తి, అభ్యాస సామర్థ్యానికి మద్దతు ఇస్తాయి. అధ్యయనంలో పాల్గొన్న కొన్ని పరిశోధనల్లో బ్లూబెర్రీలు తీసుకున్న పిల్లలు జ్ఞాపకశక్తి పరీక్షల్లో, ముఖ్యంగా పదాలను గుర్తుంచుకోవడం, కనిపించినట్లు నివేదించారు.

# సృష్టిలో తీయనిది

శాండిల్య ఆలోచిస్తున్నాడు. రిటైర్మెంట్‌కు ఇంకా పదేళ్ల పైనే ఉంది. ఇప్పటికే బాగా స్థిరపడి ఉండాల్సింది. కానీ, ఆ దిశగా పొదుపు చర్యలేవీ చేపట్టలేదు. అది తలుచుకుని కొద్దిగా చింతించాడు. అతను చేసిందల్లా అప్పుడప్పుడూ వచ్చిన బోనస్, డీఏ బకాయిలు, పే కమిషన్ వల్ల జీతం పెరిగినప్పుడు మొత్తంగా వచ్చిన డబ్బు ఇలాంటివన్నీ కలిపి సుమారుగా ఐదు లక్షల వరకూ ఫిక్స్‌డ్ డిపాజిట్ వేసి ఉంచాడు. అంతకుమించి మరేవిధమైనా పొదుపు చర్యలు చేపట్టలేదు. ఇళ్ల స్థలాలు కొనలేదు. బంగారం అసలే కొనలేదు. ప్రస్తుతం అతనుండే ఇల్లు మాత్రమే చెప్పుకోదగ్గ స్థిరాస్తి. అది కూడా పదేళ్ల క్రితం కొన్నది. ఇప్పటికీ దానికి నెలనెలా ఈఎంఐ కడుతూనే ఉన్నాడు. ఇరవై ఏళ్ల వ్యవధి.. అంటే రిటైర్మెంట్ వరకూ కడుతూనే ఉండాలి. ఏదో విధంగా దాని వ్యవధి తగ్గించుకుని అప్పునేది లేకుండా ఉండాలనుకుంటే కుదిరేట్టు లేదు. ఈసారి ఎలాగైనా ఈఎంఐ పెంచి వచ్చే ఐదేళ్లల్లో లోన్ మొత్తం తీర్చెయ్యాలి. ఉద్యోగం ఉండగానే అప్పు తీర్చేసి నిశ్చింతగా ఉండాలి. మదినిండా లెక్కలేనన్ని ఆలోచనలతో సతమతమవుతూ ఆఫీసుకు బయలుదేరాడు శాండిల్య. ఆఫీసుకు చేరుకోగానే ఎదురు పడ్డాడు సహోద్యోగి వాసుదేవన్. పక్కసీట్లోనే కూర్చుంటాడు. శాండిల్య ప్లానింగ్ వర్క్ చూస్తే వాసు టెండర్ల పని చూస్తుంటాడు. అతనికి స్టాక్ మార్కెట్ పిచ్చి కాస్త ఎక్కువే. అలాగని తాహతుకు మించి పెట్టుబడులు పెట్ట లేదు. అలాగని విపణిలో మరీ లెక్కలేనన్ని లాభాలు కూడా కళ్లజూడలేదు. మధ్యేమార్గంగా అతని పెట్టుబడుల కార్యక్రమం జరుగుతూ ఉంది. అతన్ని మందలించేవాడు.

# రోహిత్ ఖాతాలో అన్‌బిలీవబుల్ వరల్డ్ రికార్డులు




ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ.. కేవలం 2027 వన్డే వరల్డ్ కప్ కోసమే బరిలోకి దిగుతున్నాడు. అయితే తాజాగా ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ లేడని బీసీసీఐ తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇంగ్లాండ్ తో జరిగే మూడో వన్డే తర్వాత తను క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించ వచ్చనే ఊహగానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అద్భుత రికార్డుల గురించి తెలుసుకుందాం. ఇండియా క్రికెట్ టీమ్ స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్ లో ప్రపంచంలోనే మోస్ట్ డేంజరస్ బ్యాటర్ గా సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలోనే ఒకే ఒక్క మ్యాచ్ లో 264 రన్స్ సంచలన స్కోర్ కొట్టి హైయెస్ట్ ఇండివిడ్యువల్ స్కోరర్ గా అగ్రస్థానంలో నిలిచాడు. వరల్డ్ వైడ్ గా వన్డే ఫార్మాట్ లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఏకైక క్రికెటర్ గా రోహిత్ నిలిచాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ లోని అన్ని ఫార్మాట్లు కలుపుకుని ఏకంగా 600 కి పైగా సిక్సర్లు బాది గ్లోబల్ సిక్స్-హిట్ లీడర్ గా సరికొత్త రికార్డ్ నెలకొల్పాడు. 2019 ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ లో ఒకే ఎడిషన్ లో ఐదు సెంచరీలు కొట్టిన ఫస్ట్ మేల్ క్రికెటర్ గా హిస్టరీ క్రియేట్ చేయడంతో పాటు, కెప్టెన్ గా ఇండియాకు 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని అందించి రెండు ఐసీసీ టైటిళ్లు అందించిన లీడర్ గా ధోనీ తర్వాత స్థానంలో ఉన్నాడు. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్ గా నిలిచింది. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్‌గా నిలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలోనూ రోహిత్ శర్మ ఒక సంచలన రికార్డ్ క్రియేట్ చేశాడు. ఐపీఎల్ లో మొత్తం సిక్స్ టైమ్స్ టైటిల్ విన్నర్ గా నిలిచాడు. ఫస్ట్ 2009 లో డెక్కన్ చార్జర్స్ టీమ్ లో ప్లేయర్ గా టైటిల్ గెలవగా, ఆ తర్వాత ముంబై ఇండియన్స్ కు కెప్టెన్ గా మారి ఏకంగా ఐదు అద్భుతమైన ఐపీఎల్ ట్రోఫీలను (2013, 2015, 2017, 2019, 2020) అందించి లీగ్ హిస్టరీలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ ను లీగ్ లోనే ఒక మోస్ట్ రెస్పెక్టెడ్ టీమ్ గా బిల్డ్ చేయడంలో రోహిత్ కీ రోల్ ప్లే చేశాడు. ఐపీఎల్లో కేవలం కెప్టెన్సీ లోనే కాకుండా బ్యాటింగ్ లోనూ రోహిత్ శర్మ ఒక ఎలైట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. లీగ్ లో ఏకంగా 6,000 కంటే ఎక్కువ రన్స్ స్కోర్ చేయడంతో పాటు మల్టిపుల్ సెంచరీలు, హాఫ్ సెంచరీలు బాదాడు. లీగ్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఇండియన్ ప్లేయర్ గా రోహిత్ పేరిట ఒక క్రేజీ రికార్డ్ ఉంది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ ల వల్లే ఐపీఎల్ హిస్టరీలోనే ఒక అల్-టైమ్ గ్రేట్ స్టాల్వర్ట్ గా రోహిత్ శర్మ నిలిచాడు. ఏదేమైనా రిటైర్మెంట్ గురించి రోహిత్ నుంచి స్పష్టత రాకపోయినా, మూడో వన్డే తర్వాత ఈ విషయంపై క్లారిటీ వచ్చే అవకాశముంది. మరోవైపు రిటైర్మెంట్ వార్తతో హిట్ మ్యాన్ అభిమానులు ఉలిక్కి పడుతున్నారు. సోషల్ మీడియాలో రోహిత్ గురించి పోస్టులు పెడుతున్నారు. తన ఘనతల గురించి, ట్రేడ్ మార్క్ ఫుల్ షాట్ గురించి మాట్లాడుతున్నారు.

## రికార్డు క్రియేట్ చేసిన జో రూట్..!

భారత్‌తో జరిగిన రెండో వన్డేలో, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచి అరుదైన రికార్డు సాధించాడు. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌గా అతడు చరిత్ర సృష్టించాడు. కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రూట్ అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. ఛేజింగ్‌లో జట్టును ముందుండి నడిపించాడు. భారత్ నిర్దేశించిన 234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అతడు 99 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. తన 17న వన్డే సెంచరీకి కేవలం ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయాడు. ఈ ఉత్కంఠభరితమైన ముగింపుతో, ఈ సీనియర్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ మొత్తం వన్డే చరిత్రలో 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన 17వ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. గతంలో అలెన్ లాంబ్, అలెక్స్ హేల్స్, జోస్ బట్లర్ వంటి పలువురు ఇంగ్లాండ్ ఆటగాళు 50 ఓవర్ల ఫార్మాట్‌లో 99 పరుగుల వద్ద ఔట్ అయ్యారు. అయితే సక్సెస్‌ఫుల్ ఛేజింగ్‌లో చివరి వరకూ క్రీజులో ఉండి.. సెంచరీకి కేవలం ఒక పరుగు దూరంలో నిలిచిన తొలి ఇంగ్లీష్ ఆటగాడు రూట్ మాత్రమే కావడం గమనార్హం. ఇంగ్లాండ్ ఛేజింగ్ చివరి దశలో ఈ ఘనత నమోదైంది. నిజానికి రూట్ ఈజీగా సెంచరీ చేసేలా కనిపించాడు. 234 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. 42 ఓవర్లు ముగిసే సరికి 214/6తో నిలిచింది. ఆ సమయంలో రూట్.. 130 బంతుల్లో 97 రన్స్ చేశాడు. ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 20 రన్స్ అవసరం. కానీ గస్ అట్కిన్సన్.. రూట్‌కు సెంచరీని దూరం చేశాడు. 16 బంతుల్లో 23 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. దీంతో రూట్ ఆట చివరకు.. 133 బంతుల్లో 99 పరుగులు చేసి



నాటౌట్‌గా మిగిలిపోయాడు. సెంచరీ మిస్ అయినా.. రూట్ ఇంగ్లాండ్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమైన ఇదే పిచ్‌పై నిలకడగా రాణించి.. సిరీస్‌ను ఇంగ్లాండ్ 1-1తో సమం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

## అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డు సృష్టించిన కోహ్లీ

భారత క్రికెట్ దిగ్గజం, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డే మ్యాచ్ ద్వారా కోహ్లీ తన కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని దాటాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. 561వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన కోహ్లీ.. 560 మ్యాచ్‌లు ఆడిన రికీ పాంటింగ్‌ను అధిగమించి ఈ ఎలైట్ లిస్టులో ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్‌ను 2008లో ప్రారంభించాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఫార్మాట్ ఏదైనా తనదైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎన్నో అపురూప విజయాలు అందించిన కోహ్లీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో చారిత్రాత్మక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు ఏకంగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన లెజెండరీ ఆటగాళ్ల సరసన నిలిచి తన స్థాయి ఏంటో మరోసారి ప్రపంచానికి నిరూపించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ 664 మ్యాచులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత శ్రీలంక మాజీ ఆటగాళ్లు మహేల జయవర్ధనే 652 మ్యాచులతో రెండో స్థానంలో, కుమార సంగక్కర 594 మ్యాచులతో మూడో స్థానంలో, సనత్ జయసూర్య 586 మ్యాచులతో నాలుగో స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం ఐదో స్థానంలో ఉన్న కోహ్లీ.. యాక్టివ్ క్రికెటర్లలో అందరికంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 538 మ్యాచులతో ఈ జాబితాలో ఏడో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ వయసు, ఫామ్‌తో సంబంధం లేకుండా నిరంతరం కష్టపడుతూ ఫిట్‌నెస్ విషయంలో యువ ఆటగాళ్లకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ద్వారా రీఎంట్రీ ఇచ్చిన అతడు.. గురువారం జరిగిన రెండో వన్డేలో హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు.



## చరిత్ర సృష్టించిన కీరన్ పొలార్డ్!



వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం కీరన్ పొలార్డ్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 1000 సిక్సర్లను పూర్తి చేసుకున్నాడు. తద్వారా ప్రపంచంలోనే ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అగ్రరాజ్యం అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబై న్యూయార్క్‌కు సారథ్యం వహిస్తున్న పొలార్డ్.. వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన ఎలిమినేటర్-1 మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన పొలార్డ్.. 25 బంతుల్లోనే 250కి పైగా స్ట్రైక్‌రేట్‌తో 64 పరుగులు చేశాడు. ఇందులో 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు 1000 సిక్సర్ల మైలురాయికి 7 సిక్సర్ల దూరంలో ఉన్న పొలార్డ్.. ఈ మ్యాచ్‌లో 8 బాది ఈ అరుదైన ఫీట్ సాధించాడు. 39 ఏళ్ల ఏళ్ల వయసులో పొలార్డ్ ఈ ఫీట్ సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డ్ వెస్టిండీస్‌కే చెందిన యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతను 463 మ్యాచ్‌ల్లో 1056 సిక్సర్లు కొట్టాడు. 745 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్.. గేల్ రికార్డ్‌ను అధిగమించడానికి ఇంకా 56 సిక్సర్లు కావాలి. ఈ జాబితాలో వెస్టిండీస్‌కే చెందిన ఆండ్రీ రస్సెల్ 792 సిక్సర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్ కీరన్ పొలార్డ్ రాణించినా ముంబై న్యూయార్క్‌కు ఓటమి తప్పలేదు. ఆండ్రీస్ గౌస్ అద్భుత శతకంతో వాషింగ్టన్ ఫ్రీడమ్ 6 వికెట్ల తేడాతో ముంబై న్యూయార్క్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్ నిర్ణీత 20 ఓవర్లలో 267 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నికోలస్ పూరన్(33 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్స్‌లతో 106) సెంచరీతో చెలరేగగా.. కీరన్ పోలార్డ్(25 బంతుల్లో ఫోర్, 8 సిక్స్‌లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం వాషింగ్టన్ ఫ్రీడమ్ 18.4 ఓవర్లలో 270 పరుగులు చేసి రికార్డ్ విజయాన్ని అందుకుంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్(110ని), ఆండ్రిస్ గోస్(132) శతకాలతో చెలరేగాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద ఛేజింగ్ రికార్డ్‌ను సొంతం చేసుకుంది.

## తొలిసారి జపాన్ ఓపెన్ సెమీస్‌కు పీవీ సింధు




**హైదరాబాద్ :**
తన సుదీర్ఘ కెరీర్‌లో తొలిసారిగా భారత స్టార్ షట్లర్ పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నీ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రత్యర్థి నొజుమి ఒకుహర వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన సింధు, జపాన్ ఓపెన్‌లో ఇదే ఆమె అత్యుత్తమ ప్రదర్శన. సెమీఫైనల్స్‌లో ఆమె ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫైతో తలపడనుంది. 15 ఏళ్ల తర్వాత భారత మహిళా షట్లర్ ఈ టోర్నీలో సెమీఫైనల్ చేరడం విశేషం. గతంలో సైనా నెహ్వాల్ 2011లో సెమీస్‌కు చేరి ఓటమిపాలైంది.

# '3 ఇడియట్స్'లో రాంచో పాత్రకు సోనమ్ వాంగ్‌చుక్‌కు సంబంధం లేదు అసలు నిజం చెప్పిన ఆమిర్

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ తాజాగా '3 ఇడియట్స్' సినిమాపై ఎన్నాళ్లుగానో ప్రచారంలో ఉన్న అపోహకు తెరదించారు. ఆ సినిమాలో ఆయన పోషించిన 'రాంచో' (ఫున్సుఖ్ వాంగ్డు) పాత్రను లడఖ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. లండన్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆమిర్ ఖాన్, తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'లగాన్' చిత్రం 25 ఏళ్ల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రేక్షకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా '3 ఇడియట్స్' సినిమాలోని రాంచో పాత్ర, సోనమ్ వాంగ్‌చుక్ మధ్య ఉన్న సంబంధంపై ప్రశ్నలు ఎదురవగా, ఆమిర్ పూర్తి వివరణ ఇచ్చారు.రాంచో పాత్రను సోనమ్ వాంగ్‌చుక్‌ను దృష్టిలో పెట్టుకుని రాశారనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆమిర్ స్పష్టం చేశారు. '3 ఇడియట్స్' సినిమా రూపొందించే సమయంలో మాకు సోనమ్ వాంగ్‌చుక్ గురించి అసలు తెలియదు. ఆ పాత్రకు ఆయన జీవితానికి ఎలాంటి సంబంధం లేదు. అది కేవలం సంవత్సరాలుగా కొనసాగుతున్న ఒక అపోహ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల సినిమాలో 'చతుర్ రామలింగం' పాత్ర పోషించిన నటుడు ఓమి వైద్య చేసిన వ్యాఖ్యలను కూడా ఆమిర్ ప్రస్తావించారు. ఓమి చెప్పిన వీడియో నేను కూడా చూశాను. కానీ అది సరైన సమాచారం కాదు. బహుశా అతను అలా భావించి ఉండొచ్చు. కథ రచయితలు రాజ్‌కుమార్ హిరాణీ, అభిజాత్ జోషి, నేను... ఎవరికీ ఆ సమయంలో సోనమ్ వాంగ్‌చుక్ గురించి తెలియదు అని స్పష్టం చేశారు.సినిమా పాత్రకు సంబంధం లేకపోయినా, సమాజం కోసం సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని ఆమిర్ కొనియాడారు. ఆయన చేస్తున్న మంచి పనులకు గౌరవం ఇవ్వడానికి '3 ఇడియట్స్'తో సంబంధం ఉండాల్సిన అవసరం లేదు. ఆయన సేవలు స్వతంత్రంగా ఎంతో విలువైనవి అని అన్నారు. ప్రస్తుతం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షపై కూడా ఆమిర్ స్పందించారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం ఆయన చేస్తున్న నిరసనపై ఆందోళన వ్యక్తం చేస్తూ... ఆయన ఆరోగ్యం గురించి మేమంతా ఆందోళన చెందుతున్నాం.

ఆయన త్వరగా కోలుకుని, ఈ దీక్షను శాంతియుతంగా ముగించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమానికి ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు మద్దతు ప్రకటించారు.



# స్నేహితుల సర్‌ప్రైజ్‌తో సమంత సీమంతం కుటుంబ వేడుకలో ఎమోషనల్ మూమెంట్స్ వైరల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంలో హ్యాపీ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తుంది. ఇటీవల సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఓ సన్నిహిత కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి వేడుకకు వెళ్లిన ఈ జంటకు అక్కడ స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. సమంత గర్భిణిగా ఉండటంతో ఎలాంటి హడావిడి లేకుండా అక్కడే చిన్నపాటి సీమంతం వేడుక నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సమంతకు కొత్త దుస్తులు అందించి, స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు. ఈ సర్‌ప్రైజ్‌ను అస్సలు ఊహించని సమంత ఒక్కసారిగా ఎమోషనల్ అయి స్నేహితుల ప్రేమాభిమానాలకు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాజ్ నిడిమోరు కూడా ఈ ప్రత్యేక క్షణాలను ఎంతో ఆస్వాదించినట్లు సమాచారం.ఈ వేడుకలో సమంత, రాజ్ నిడిమోరు ఒకే రంగు మెరూన్ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతున్న సమంత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడిపిన ఆప్యాయ క్షణాలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు బయటకు రావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సమంత జీవితంలో ఇది మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొద్ది రోజులుగా సమంత గర్భధారణపై వార్తలు వినిపిస్తుండగా, ఇటీవల జరిగిన 'మా ఇంటి బంగారం' విజయోత్సవ కార్యక్రమంలో ఆమె బేబీ బంప్‌తో కనిపించడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లకు విరామం ఇచ్చి కుటుంబంతో కలిసి ఈ ప్రత్యేక సమయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తోంది.

నటిగా వరుస విజయాలతో కెరీర్‌లో కొత్త అధ్యాయం ప్రారంభించిన సమంతకు, ఇప్పుడు వ్యక్తిగత జీవితంలోనూ కొత్త ఆనందం చేరువైంది. కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య జరిగిన ఈ సీమంతం వేడుక ఆమె జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోనుంది. అభిమానులు కూడా తల్లి కాబోతున్న సమంతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆరోగ్యంగా కోరుకుంటున్నారు.



# పరభాషా దర్శకులతో వరుస సినిమాలు 'పుష్ప 3' మరింత ఆలస్యం కానుందా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో అత్యంత బిజీ హీరోల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. 'పుష్ప' సిరీస్‌తో దేశవ్యాప్తంగా అపారమైన క్రేజ్ సంపాదించుకున్న బన్నీ, ఇప్పుడు వరుసగా భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే ఆయన కొత్త లైనప్ చూసిన అభిమానుల్లో ఒకవైపు ఉత్సాహం కనిపిస్తుండగా, మరోవైపు 'పుష్ప 3' భవితవ్యంపై ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ తమిళ స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీ 'రాకా' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. భారీ వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా ఈ సినిమా విడుదల 2027 చివర్లో లేదా 2028కి వెళ్లే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.'రాకా' తర్వాత బన్నీ మరో తమిళ స్టార్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ కూడా భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగానే, మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్‌తో కూడా అల్లు అర్జున్ సినిమా దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇటీవల బసిల్ సోషల్ మీడియాలో ' అని రాసి ఉన్న క్యాప్ ఫొటోను షేర్ చేయడం ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న వార్తలకు మరింత బలం చేకూర్చింది.బసిల్ జోసెఫ్‌తో సినిమా గురించి అధికారిక ప్రకటన ఇంకా రాకపోయినా, ఇద్దరి మధ్య చర్చలు పూర్తయ్యాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే సమయంలో మరో ఆసక్తికరమైన చర్చ ఇండస్ట్రీలో మొదలైంది.అల్లు అర్జున్ వరుసగా తమిళ, మలయాళ దర్శకులతో సినిమాలు చేస్తుండటంతో, తనను స్టార్ స్థాయికి తీసుకెళ్లిన తెలుగు దర్శకులతో మళ్లీ ఎప్పుడు పని చేస్తారనే ప్రశ్న అభిమానుల్లో వ్యక్తమవుతోంది. 'పుష్ప'తో ఆయన జాతీయ అవార్డు అందుకుని పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. అందుకే సుకుమార్ దర్శకత్వంలో రావాల్సిన 'పుష్ప 3' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రస్తుతం బన్నీ కమిట్‌మెంట్లను పరిశీలిస్తే, 'పుష్ప 3' ప్రారంభం కావడానికి ఇంకా చాలా సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అట్లీ సినిమా, లోకేశ్ కనగరాజ్ ప్రాజెక్ట్, బసిల్ జోసెఫ్ చిత్రం పూర్తయ్యే వరకు సుకుమార్ సినిమా పట్టాలెక్కడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే జరిగితే 'పుష్ప 3' 2030 తర్వాతే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం వైరల్ అవుతున్నాయి.

# ఓటీటీలోకి వచ్చేసిన 'మా ఇంటి బంగారం' సమంత బ్లాక్‌బస్టర్ 4 భాషల్లో స్ట్రీమింగ్




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటించి, నిర్మించిన సూపర్‌హిట్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో భారీ విజయాన్ని నమోదు చేసి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్న ఈ చిత్రం, తాజాగా ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన 'మా ఇంటి బంగారం' కేవలం 28 రోజులకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి రావడం విశేషం. సాధారణంగా భారీ బడ్జెట్ స్టార్ హీరోల సినిమాలకే త్వరగా ఓటీటీ రిలీజ్ లభించే పరిస్థితుల్లో, మహిళా ప్రధాన కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం అదే స్థాయిలో ప్రేక్షకాదరణ పొందడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ చిత్రానికి రాజ్ నిడిమోరు స్క్రీన్‌ప్లే అందించారు. భావోద్వేగాలు, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి మహిళా ప్రధాన తెలుగు చిత్రాల్లో కొత్త రికార్డు సృష్టించింది.ఈ చిత్రంలో సమంత 'స్వర్ణ' పాత్రలో కనిపించింది. పెళ్లి తర్వాత తొలిసారి భర్త ఇంటికి వెళ్లిన ఓ యువతి, కొత్త కుటుంబంలో కలిసిపోవడానికి ప్రయత్నించే సమయంలో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గత జీవితానికి సంబంధించిన ఓ రహస్యం ఆమె జీవితాన్ని మలుపుతిప్పుతుంది. కుటుంబాన్ని కాపాడుకోవడానికి స్వర్ణ చేసిన పోరాటమే సినిమా ప్రధాన కథ.భావోద్వేగ సన్నివేశాలతో పాటు సమంత చేసిన యాక్షన్ ఎపిసోడ్లు కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంత స్వయంగా రాజ్ నిడిమోరు, హిమాంక్ రెడ్డి దువ్వూరుతో కలిసి నిర్మించారు. నటిగానే కాకుండా నిర్మాతగా కూడా సమంత మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సినిమాలో గుల్షన్ దేవయ్య, దిగంత్ మంచాలే, శ్రీముఖి, మంజూష ముళ్లపూడి, గౌతమి కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. 'మా ఇంటి బంగారం' ప్రస్తుతం జియో హాట్‌స్టార్‌లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంది. జూలై 17 అర్ధరాత్రి నుంచే స్ట్రీమింగ్ ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పటికే ఓటీటీ ప్రేక్షకుల మంచి స్పందన అందుకుంటోంది.

# సోనమ్ వాంగ్‌చుక్ ఆ పాత్రకు లింకు లేదుఆమిర్ ఖాన్



**లండన్:** సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రేరణతోనే త్రీ ఇడియట్స్ చిత్రంలో రాంచో పాత్రను సృష్టించినట్లు ఇటీవల ఆ చిత్రంలో నటించిన ఓమి వైద్యా పేర్కొన్నారు. అయితే ఆ వ్యాఖ్యలపై బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ స్పందించారు. ఓమి వైద్యా చేసిన వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. తప్పుడు రీతిలో తన పాత్రను అర్థం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్‌ను తప్పించాలని కోరుతూ కాక్రోచ్ పార్టీ చేస్తున్న ధర్నాకు మద్దతుగా విద్యా సంస్కర్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రస్తుతం ఆమరణ దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వాంగ్‌చుక్ దీక్ష పట్ల ఆమిర్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. 3 ఇడియట్స్ చిత్రంలో ఫున్‌సుక్ వాంగ్డూ పాత్రను ఆమిర్ పోషించాడు. ఆ ఫిల్మ్‌లో రాంచో క్యారెక్టర్ పేరుతో ఆ పాత్ర ఫేమస్ అయ్యింది. అయితే విద్యా సంస్కర్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రేరణతో ఆ పాత్రను సృష్టించినట్లు ఆ సినిమాలో నటించిన ఓమి వైద్యా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.లండన్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఆమిర్ ఖాన్ ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తనకు కానీ, ఆ చిత్ర దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీకి కానీ, రచయిత అభిజత్ జోషీకి కానీ.. సామాజిక కార్యకర్త వాంగ్‌చుక్ ఎవరో తెలియదన్నారు. 2009లో రిలీజైన 3 ఇడియట్స్ చిత్రం బాలీవుడ్‌లో పెద్ద హిట్ కొట్టింది. వాంగ్‌చుక్‌తో రాంచో పాత్రకు సంబంధం లేదని, ఆ చిత్రం చేస్తున్న సమయంలో సోనమ్ అనే వ్యక్తి ఎవరో తెలియదని, చిత్ర బృందంలోని కీలక వ్యక్తులకు ఎవరికీ తెలియదని ఆమిర్ అన్నారు.నటుడు ఓమి వైద్యా 3 ఇడియట్స్ చిత్రంలో చాతురు రామలింగం పాత్రను పోషించారు. అయితే ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు పెట్టారు. వాంగ్‌చుక్ ఆధారంగా రాంచో క్యారెక్టర్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఆమరణ దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌కు మద్దతు ఇవ్వాలని ఓమి వైద్యా తన సోషల్ మీడియా పోస్టులో కోరారు.

చాతుర్ పోస్టు చేసిన వీడియోను చూశానని, కానీ అతను తప్పుడు విషయాన్ని చెప్పారన్నారు. చాతురు పోస్టు చేసిన వీడియో తర్వాత రాంచో క్యారెక్టర్ గురించి ఆన్‌లైన్‌లో చర్చ మొదలైంది. ఇక మరో వైపు వాంగ్‌చుక్ తన ఆమరణ దీక్షను విరమించాలని ఆమిర్ కోరారు.

# 'NBK111' రిలీజ్ డేట్ ఫిక్స్ ప్రభాస్ 'ఫౌజీ'తో క్లాష్ తప్పించుకునే ప్లాన్‌లో బాలయ్య టీమ్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మాస్ చిత్రాల స్పెషలిస్ట్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై భారీ హైప్ ఏర్పడింది. ముఖ్యంగా బాలయ్య స్టైలిష్ మాస్ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ చిత్రంలో బాలకృష్ణను ఇప్పటివరకు చూడని కొత్త స్టైలిష్ అవతారంలో గోపీచంద్ మలినేని చూపించబోతున్నారని గ్లింప్స్ ద్వారానే స్పష్టమైంది. పవర్‌ఫుల్ యాక్షన్‌తో పాటు స్టైలిష్ ప్రెజెంటేషన్‌కు ప్రాధాన్యం ఇస్తూ సినిమాను రూపొందిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ సినిమా కోసం బాలయ్య అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉంటే, ఇప్పుడు విడుదల తేదీ గురించిన చర్చ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 25 క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ సినిమాను డిసెంబర్ తొలి వారంలోనే విడుదల చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'ఫౌజీ' డిసెంబర్ 3న విడుదల కానుందని అధికారికంగా ప్రకటించడంతో మేకర్స్ తమ వ్యూహాన్ని మార్చుకున్నట్లు సమాచారం. ప్రభాస్ సినిమాతో పోటీ పడకుండా, క్రిస్మస్ హాలిడే సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని డిసెంబర్ చివరి వారంలో విడుదల చేస్తే కలెక్షన్లకు మరింత అనుకూలంగా ఉంటుందని చిత్రబృందం భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. క్రిస్మస్ సెలవులు, అనంతరం న్యూ ఇయర్ హాలిడేస్ కలిసి రావడం వల్ల సినిమాకు లాంగ్ రన్ దక్కే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో బాలకృష్ణ మరోసారి తన మాస్ పవర్‌ను చూపించేందుకు సిద్ధమవుతున్నారు. గోపీచంద్ మలినేని మార్క్ యాక్షన్, బాలయ్య స్క్రీన్ ప్రెజెన్స్, హై వోల్టేజ్ ఎలివేషన్ సీన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అయితే డిసెంబర్ 25 విడుదల తేదీపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రిలీజ్ డేట్ ఖరారైతే, ఈ క్రిస్మస్ సీజన్‌లో బాలయ్య అభిమానులకు మరో భారీ సినీ పండుగ ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# అజిత్ సినిమాలో కీలక పాత్ర

అనతికాలంలోనే తారపథంలో దూసుకుపోతున్నది అస్సామీ సోయగం కయాదు లోహర్. డ్రాగన్, ఫంకీ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈ భామ ప్రస్తుతం 'ది ప్యారడైజ్'లో నాని సరసన కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఆమె తమిళంలో మరో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. అగ్ర హీరో అజిత్ 64వ సినిమా కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

దీనికి అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది. ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో కయాదు లోహర్ నటించనున్నట్లు తెలిసింది.



కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఇదిలావుండగా సూర్య 48వ చిత్రంలో కూడా కయాదులోహర్ నాయికగా నటిస్తున్నది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com